SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 251

కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19, ... కలకత్తా - 1

విజయవాడ, బుధవారం 15-12-1965 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు 8 పైసలు

కాశ్మీర్ సమస్య పైసమితిలో అయూబ్ ప్రసంగం: సభ్యులఅసంతృప్తి



పాక్ అధ్యక్షుని సంప్రదాయ విరుద్ధ చర్యకు భారత్ ఆక్షేపణ

తాష్కెంట్ చర్చల సాఫల్యానికి దోహదకారి కాజాలదని పార్థసారథి హెచ్చరిక

న్యూయార్క్, డిసెంబర్ 14:

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ 20 వ సమావేశంలో పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నిన్న చేసిన ప్రసంగాన్ని సభ్యులు లోలోపల నిరసించారు

పాకిస్తాన్‌ను గట్టిగా బలపరిచే దేశాలలో కొన్ని మాత్రమే— అంటే తమ పొరుగు రాజ్యాలతో పాకిస్తాన్‌కలె వివాదాలు, సమస్యలు ఉన్నవి మాత్రమే శ్రీ అయూబ్‌ఖాన్ ప్రసంగంపట్ల ఆసక్తిని కనబరచాయని పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నారు. శ్రీ అయూబ్ ఖాన్ ప్రసంగం, సర్వప్రతినిధిసభ సభ్యులలో చాలమందికి అసంతృప్తిని కలిగించింది. కాశ్మీర్ సమస్యపై భారత్, పాకిస్తాన్ వాదోపవాదాలు విసలేక తమకు విసుగు పుడుతున్నదని వారు ఇదివరలో పలుమార్లు పేర్కొనడం జరిగింది.

ఐక్యరాజ్యసమితిని సందర్శించే ఇతర రాజ్యాధినేతలకు లభించే మామూలు మర్యాదే అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కూ లభించింది. మామూలుగా రాజ్యాధినేతలకు అతిథ్యమర్యాద లభ్యమవుతుంది. సమితి ప్రధానకార్యదర్శి వారికి స్వాగతమిస్తారు. విందు చేస్తారు. ఆ తర్వాత ఆరాజ్యాధినేత తమప్రాంతరాజ్యాల ప్రతినిధుల బృందాన్ని కలుసుకుంటారు. సర్వప్రతినిధిసభలో ప్రసంగిస్తారు. వారు సభకు వచ్చినప్పుడు, సభనుంచి వెళ్లినప్పుడు సభ్యులు లేచి నిలబడి హర్షధ్వానాలు చేస్తారు. సభలో ప్రసంగించినందుకు గాను సభాధ్యక్షుడు ఆ రాజ్యాధినేతకు అభినందనలు తెలుపుతారు.

ఇందుకు బదులుగా ఆ రాజ్యాధినేత వివాదాస్పదమైన అంశాలను గురించి మాట్లాడకూడదు. ఇతరదేశాలతో తమకు గల వివాదాలను గురించి అన్యాపదేశంగా ఒకటి రెండు మాటలు తప్ప ఎక్కువ చెప్పకూడదు. ఇది చాలాకాలంగా వస్తున్న సంప్రదాయం.

కాని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న ఈ పద్ధతిని విడచి పెట్టి వేరు మార్గాన్ని అవలంబించారు. సర్వప్రతినిధి సభ అధికారులు, ఆసక్తిగల ప్రతినిధివర్గాలు పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి పాకిస్తాన్ అధ్యక్షునికి ఈ సంప్రదాయం గురించి ముందుగా సూచించినా ఏమీ లాభంలేకపోయింది.

శ్రీ అయూబ్‌ఖాన్ సభనుంచి వెళ్లిపోయిన తర్వాత విస్తృత సమావేశం ప్రారంభమైనప్పుడు భారత ప్రతినిధి పార్థసారథి వేదికపైకి వెళ్లి వెనుకటి సంప్రదాయం ప్రకారం అధ్యంతరం తెలిపినప్పుడు సభ్యులెవరికీ ఆశ

(మిగతా 2 వ పేజీలో)

నిర్యుద్ధసంధికి అయూబ్ పరితులు

సర్వ ప్రతినిధి సభలో ప్రసంగం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్ 14

తమ దేశంతో 'నిర్యుద్ధ ఒప్పందాన్ని' కుదుర్చుకోవలసిందిగా పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న భారత దేశానికి విజ్ఞప్తి చేశారు.

ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభలో శ్రీ అయూబ్ ఖాన్ ప్రసంగిస్తూ, ఉభయ దేశాల నాయకులు తమ విభేదాలను సంప్రతింపులద్వారా, మధ్యవర్తిత్వంద్వారా, లేదా పరిష్కర్తృత్వంద్వారా పరిష్కరించుకోవాలని కూడా ప్రతిపాదించారు.

అయితే కాశ్మీర్ ప్రజలు స్వయం నిర్ణయాధికారం హక్కును అమలు జరుపుకోవడానికి సంబంధించిన ఒప్పందాన్ని భారత్ ముందుగా గౌరవించాలని, తాము కూడా అలాంటి ఒప్పందాన్ని పాటించగలమని ఆయన చెప్పారు.

శ్రీ అయూబ్‌ఖాన్ సర్వప్రతినిధి సభలో ప్రసంగించడానికి ముందు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను కలుసుకొన్నారు. శ్రీ ఉథాంట్ యిచ్చిన విందుకు హాజరైనారు. ఆఫ్రో ఆసియన్ ప్రతినిధుల బృందం రహస్య సమావేశానికి హాజరైనారు.

ఆ సమావేశంలో శ్రీ అయూబ్ చేసిన ప్రసంగం వివరాలు వెల్లడి కాలేదు.

శ్రీ అయూబ్‌ఖాన్ తన ప్రసంగంలో ఇలా అన్నారు: "పాకిస్తాన్ ప్రస్తుతం రక్తపాతంతో కూడిన సాయుధ సంఘర్షణకు లోనయింది. ఉభయదేశాలూ ఒక దాని ఎదురుగా మరొకటి మోహరించి నివున్నాయి. ప్రతిరోజూ యుద్ధవిరమణ ఉల్లంఘనలు జరుగుతోంది. భారతీయ నాయకులు కవ్వింపు ధోరణిలో ఉపన్యాసాలు చేస్తున్నారు. శత్రుత్వచర్యలను తిరిగి ప్రారంభించాలన్న ఆకాంక్ష ఆ ప్రసంగాలలో వ్యక్తమవుతోంది.

"విస్తృతప్రపంచం కూడా ఈ పరిస్థితిలో చిక్కుకొనే ప్రమాదం వుంది. భారత్, పాకిస్తాన్‌లు శాంతి యుతంగా, పొరుగు దేశాలవలె వ్యవహరించడం ముఖ్యం.

"వివరులన్నింటిని శాంతి ప్రయోజనం నుంచి మళ్ళించే స్థితిలో ఉభయదేశాలు కాలం గడపజాలవు. అలా నా రెండు దేశాలు గరిష్ట స్థాయిలో రక్షణకు సిద్ధమవుతున్నాయి.

(మిగతా 3 వ పేజీలో)

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు

రాష్ట్రప్రభుత్వ వైఖరిపై సిబ్బంది ఆసక్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 14; ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలంటూ పరిపాలనా సంస్కరణల సంఘం చేసిన సిఫార్సు పట్ల, 55 ఏళ్ల వయస్సులోగాని, అవిరామట పరిస్థితిలోనైనా గాని ఉద్యోగిని రిటైర్‌చేసే హక్కును రాష్ట్ర ప్రభుత్వం అట్టే బెట్టుకొనటంపట్ల ప్రభుత్వోద్యోగులు గొడవైన ఆసక్తి చూపుతున్నారు.

విబంధనలు రూపొందించటానికి తనకుగల అధికారాన్నివినియోగించుకునిరాష్ట్రప్రభుత్వం ఉద్యోగులు పదవీ విరమణ వయస్సును 55 సంవత్సరాలకు నిర్ణయించింది.

ఈ పదవీ విరమణ వయస్సును పెక్కు దశాబ్దాలక్రితం నిర్ణయించటం జరిగిందనీ, దరిమిలా ఆయుః ప్రమాణం బాగా పెరిగిందనీ, 55 ఏళ్ల వయస్సులో ఉద్యోగ విరమణం చేసే పెక్కుమంది ఉద్యోగులు శారీరకంగాను, మానసికంగాను ధృఢంగా ఉన్నారనీ విజ్ఞప్తి చేయటం జరిగింది.

ఉద్యోగ విరమణ వయస్సును మార్చ నవసరంలేదని దక్షిణాదిరాష్ట్రాలు వాదించటంతో ఇప్పుడు చిక్కు ఏర్పడింది. పదవీ విరమణ వయస్సును పెంచినట్లయితే, ఇదివరకే ఉద్యోగాలలో ఉన్నవారికి ఇబ్బంది కలుగుతుందన్నది ఇందుకు ఒక కారణం.

ఆగ్నేయాసియాలో క్లిష్ట సమస్యలు

జనరల్ నెవిన్-శాస్త్రిలు ప్రధానంగా చర్చించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 14: వచ్చేవారం రంగూన్‌లో శాస్త్రి—నెవిన్‌ల మధ్య జరిగే చర్చలలో ఆగ్నేయాసియాలో చరిత్రితి గురించి, ఈ ప్రాంతంలో వివాదాలను గురించి ప్రధానంగా చర్చిస్తారు.

చైనా సైనికుల పరిహద్దు అతిక్రమణ వల్ల తీవ్రమైన చైనా—భారత్ సరిహద్దు సమస్యలు, భారత్—పాకిస్తాన్ పోరాటం సమస్యలు ఈ చర్చలలో ప్రస్తావనకువస్తాయి.

ఏడేమాసాల కాలవ్యవధిలో రెండుసార్లు సమావేశమవుతున్న ఈ ఇద్దరు నాయకులు తమ చర్చల సందర్భంలో ప్రపంచ పరిస్థితిని సమీక్షించడంతోపాటు పరస్పర ఆసక్తికరమైన ఇతర సమస్యలపై కూడా ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకొంటారు.

శ్రీ శాస్త్రి బర్మాలో మూడురోజుల పర్యటన నిమిత్తం డిసెంబరు 20 న రంగూన్ వస్తారు. అయితే బర్మా విప్లవమండలి అధ్యక్షునితో లాంఛనప్రాయమైన చర్చలు ఆ మరునాడు ప్రారంభమవుతాయి.

డిసెంబరు 20 వ తేదీన ప్రధాని శాస్త్రి గౌరవార్థం జనరల్ నెవిన్ విందు చేస్తారు. ప్రధాని శాస్త్రివెంట శ్రీమతి లలితాశాస్త్రి కూడా రంగూన్ వెడతారు. విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ప్రధాని కార్యదర్శి శ్రీ ఎస్. కె. ఝా, విదేశీవ్యవహారాలమంత్రి కార్యదర్శి శ్రీ బి. కె. కపూర్, ప్రధానమంత్రి సంయుక్త కార్యదర్శి శ్రీ రాజేశ్వర్ ప్రసాద్‌లు రంగూన్ చర్చలలో శ్రీ శాస్త్రికి సహకరించే అధికారబృందంలో వుంటారు.

సెసిలావద్ద 30 మంది చైనా సైనికుల హతం

ఇద్దరు భారతీయుల మృతి: ఉత్తర సిక్కిం సరిహద్దుల్లో ఘర్షణ జరుగుతూన్న సూచన

ఢిల్లీలో ఉన్నతస్థాయి చర్చలు: పెకింగ్‌కుఆక్షేపణ

న్యూఢిల్లీ, డిసెంబరు 14:

డిసెంబరు 12 వ తేదీ మధ్యాహ్నం ఉత్తర సిక్కింలోని 'సెసిలా' వద్ద చైనీయులతో జరిగిన ఘర్షణలో 30 మంది చైనీయులు హతులైనారు. ఈ సంఘర్షణ యింకా కొనసాగుతూనే వున్నట్లు యిక్కడకు నేటివరకూ అందిన తాజా వార్తలు సూచిస్తున్నాయి.

ఈ సంఘర్షణ ఫలితంగా ఇద్దరు భారతీయ సైనికులు మృతులైనారు. ఏ డివిజనుకి చెందినవారు తెలియడం లేదు.

డిసెంబరు 12 వ తేదీనాడు 250 నుంచి 300, మందిదాకా చైనీయులకు, భారత గస్తీదళానికి మధ్య యీ సంఘర్షణ "సెసిలా"కు వాయవ్యంగా 3 మైళ్లల్లో పెద్దఎత్తున ప్రారంభమైంది.

గత సెప్టెంబర్ మధ్యకాలంలో ప్రారంభమైన చైనా అతిక్రమణలలో యీ సంఘర్షణలో వారు పొందిన నష్టమే అన్నింటికన్నా యెక్కువైనది.

ఉత్తరసరిహద్దులో చైనావారి అతిక్రమణలు ఎక్కువై వున్నాయి.

సిక్కింలోను, లడక్‌లోను నీఫేలోను — మొత్తం 35 సార్లు చైనా అతిక్రమణలు జరిపింది.

12 వ తేదీ సంఘర్షణ ముగిసినట్లు యింత వరకూ ఎలాంటి వర్తమానమూ అందలేదు.

ఈ పోరాటంలో చైనా సైన్యం జతఘ్నులు, ఆటోమాటిక్ రైఫిళ్లు వాడుతున్నట్లు తెలుస్తోంది.

చవాన్ హామీ

రక్షణమంత్రి చవాన్ నేడు తన తోటి మంత్రులకు సిక్కిం సరిహద్దులను చైనా అతిక్రమణలనుంచి రక్షించే అవసరమగు తగు చర్యలు తీసుకోడం జరుగుతుందని హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

డిసెంబర్ 12 నాటి సంఘర్షణతోపాటు ఉత్తరసిక్కింలో చైనా అతిక్రమణలవల్ల ఉత్పన్నమయిన తీవ్రపరిస్థితులను నేడు అత్యున్నతస్థాయిన యిక్కడ సమీక్షించడం జరిగింది. ఈ పరిశీలనలో శ్రీ చవాన్ 12 వ తేదీ సంఘటన వివరాలు పూర్తిగా అందజేశారు.

చైనా అభూతకల్పనల ఆక్షేపణ

12 వ తేదీనాటి పోరాటం ప్రారంభమయ్యేదాకా జరిగింది. చైనాసేన తమవారి మృతకళేబరాలను చీకటిలో మోసుకునిపోయారు.

చైనా కొత్తగా చేసిన యీ దురాక్రమణ భారత్ తీవ్ర అభిక్షేపణను చైనా రాయబార కార్యాలయానికి అందజేసింది. అందులో యిలా పేర్కొనడం జరిగింది.

"చైనా తన సేనలను దుష్కార్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆధారరహితాలైన అభూతకల్పనలతో ఒక ఆక్షేపణపత్రాన్ని పెకింగ్‌లోని భారత్ రాయబార కార్యాలయానికి 13 వ తేదీ తెల్లవారుఝామున 4 గంటలకు అందజేసింది."

"అయితే నాటి చైనా దుష్కార్యలు యిలాంటి అభూత కల్పనలతో కప్పిపుచ్చుకోడానికి వీలు కానంతటి పెద్దవి."

చైనా యీ విలక్షణపత్రంలో 5 గురు భారతీయ సైనికులను తమ అక్రమ ప్రవేశం చేసిన పేరుతో చంపేసినట్లు ముగ్గురుభారతీయులను వశం చేసుకున్నట్లు ఒప్పుకున్నది. భారత్ వారిని తక్షణమే తిరిగి యిచ్చివేయాలని కోరింది.

జబల్పూర్, డిసెంబర్ 14: దక్షిణ సమస్తాన్ కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని స్థానికాధికారి బ్రిగేడియర్ జనరల్ హాకమ్ సింగ్ నిన్న ఒక డిక్రీని జారీచేశారు.

తాష్కెంట్ చర్చలకు అయూబ్ ప్రసంగం దోహదం కాదు

విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిశంబరు 14:

భారత దేశంతో పాకిస్తాన్‌కుగల అభిప్రాయభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి పాకిస్తాన్‌కు యిష్టం లేదన్నది పాతవైఖరియే. దానినే తిరిగి సమితిలో అయూబ్ ఖాన్ తన ఉపన్యాసంద్వారా మరోసారి ప్రకటించారు. అని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరిక్కడి వ్యాఖ్యానించారు.

శ్రీ అయూబ్‌ఖాన్ చేసిన నిర్యుద్ధ ప్రతిపాదన నిజానికి ప్రతిపాదనే అని పించుకోదు. కారణం దానికి అనేక షర్తులను పెట్టడం జరిగింది. పోతే శ్రీ అయూబ్‌ఖాన్ ప్రసంగం, తాష్కెంట్ చర్చలను ఫలప్రదం చేసే తీరులో లేనేలేదు అని ఆ ప్రతినిధి అన్నారు.

ఇది ఇలా వుంచి అభిజ్ఞవర్గాలు ఈ సందర్భంలో ఇలా మాటాడారు.

శ్రీ అయూబ్‌ఖాన్ సమితిని తప్పుదారి పట్టించాలనే వుద్దేశంతో తమ ప్రసంగం కొనసాగించారు. పాకిస్తాన్ నిర్యుద్ధ సంధికి సిద్ధంగా వున్నట్లు మభ్యపెట్టాలనే యత్నం చేశారు.

శ్రీ అయూబ్‌ఖాన్ భారత్ పదే పదే చేసిన నిర్యుద్ధ సంధి ప్రకటన సూసే ఎత్తుకుండా ప్రసంగించారు. సైగా కశ్మీరులనే భారత ప్రధాని శ్రీ శాస్త్రి నిర్యుద్ధ సంధిపై పాకిస్తాన్‌ను సంతకం చేయమని చేసిన ప్రకటనను అభిజ్ఞవర్గాలు ఈ సందర్భంలో పేర్కొన్నారు. పాక్ కేవలం యుద్ధాన్నే ఆగాడా పరిష్కారం మార్గంగా భావిస్తున్నది.

రొడీషియాపై మండలిసభ వాయిదా

సమితి న్యూయార్క్, డిసెంబర్ 14: రొడీషియాపై ఈ మధ్యాహ్నం జరగాల్సిన మండలి సమావేశం తిరిగి వాయిదాపడ్డది. ఫలానితేదీన అని ప్రకటన కూడా జరుగకుండా సమావేశం వాయిదాపడ్డది.

కాశ్మీర్ పై పరిష్కారం: అమెరికా సహాయానికి అయూబ్ ఖాన్ అభ్యర్థన

వాషింగ్టన్, డిశంబర్—14

యుద్ధవిరమణ అనే సన్నని దారంపై భారతదేశంతో శాంతి ఆధారపడి ఉన్నదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడిక్కడ చెప్పారు.

అధ్యక్షుడు జాన్సన్‌తో చర్చలు జరిపేందుకు యిక్కడికి వచ్చిన కొద్దిసేపటి తర్వాత మాట్లాడుతూ అయూబ్ ఖాన్ పైవిధంగా చెప్పారు.

సెప్టెంబర్‌లోజరిగిన కాశ్మీర్ పోరాటం చిన్నదే అయినా, మనిశితమైనది, ఎంతో రక్తపాతంతో కూడినదని, అక్కడ చాల అస్థిరంగా వున్న యుద్ధ విరమణస్థితి శాంతి ఆధారపడి వుందని అయూబ్‌ఖాన్ అన్నారు.

అయూబ్‌ఖాన్ ఇంకా ఇలా అన్నారు:

"మీరు దూరంగావున్నారని నాకు తెలుసు. అయినా నేడు ప్రపంచంలో అతి పెద్ద దేశంగా, మిగతా ప్రపంచం పట్ల మీ కొక బాధ్యత కలదు మమ్మల్ని కత్తుల వరుసున్న సమస్యల పరిష్కారంలో శక్తివంతమైన మీ నాయకత్వంకింద గల అమెరికన్ ప్రభుత్వం పూర్తిగా సహకరించగలదనడంలో నా కెట్టి సందేహం లేదు."

"మేము యుద్ధాన్ని భరించలేము. ఉత్కృష్ట పరిస్థితిని భరించలేము. శాంతికోసం అన్వేషనే మా లక్ష్యం. గౌరవప్రదమైన సక్రమమైన షరతులపై శాంతి సాధనలో తోడ్పడేందుకు పాకిస్తాన్ శాయశక్తులా కృషి చేస్తుంది."

పాకిస్తాన్ నాయకుడు ఆ విధంగా అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో తన చర్చలలో ఇంతవరకు ప్రధానంగా ప్రస్తావనకు రానున్న అంశం కాశ్మీర్ సమస్య అని సూచించాడు.

ఈ ఉభయ దేశాల నాయకులు వైట్ హౌస్ లాన్‌లో కలుసుకున్నప్పుడు తమపాత మైత్రిని వ్యక్తం చేసుకున్నారు. 21 తుపాకుల వందనంతో సహా అయూబ్‌ఖాన్‌కు అన్ని సైనిక లాంచనాలు జరిగాయి.

తాముఅమెరికాఅధ్యక్షుడుజాన్సన్‌తో జరిపే చర్చలు ఆసియాలోను, ఇతర ప్రాంతాలలో శాంతిని నెలకొల్పడానికి సహాయపడగలవనే విశ్వసిస్తున్నానని పాకిస్తాన్‌అధ్యక్షుడుఅయూబ్ ఖాన్ నేడిక్కడ అన్నారు.

అయూబ్‌ఖాన్‌కు జాన్సన్ స్వాగతం చెప్పుతూ, పాకిస్తాన్, అమెరికాల మధ్యగల సంబంధాలను గురించి మాట్లాడారు.

జాన్సన్, అయూబ్‌ఖాన్‌ల మధ్య చర్చలు నేడు వైట్ హౌస్‌లో ప్రారంభమయ్యాయి. ఈ చర్చలు రెండు రోజులు జరుగుతాయి. ఈ చర్చలు జరిపేందుకు న్యూయార్క్‌నుంచి

(మిగతా 3 వ పేజీలో)

34 మంది లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థుల అరెస్టు

లక్నో, డిసెంబర్ 14: నిన్నటినుంచి లక్నో విశ్వవిద్యాలయ ప్రాంతంలో విధింపబడిన 144 వ సెక్షనును ఉల్లంఘించినందులకు పోలీసులు మొత్తం 34 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

మరో 24 మందిని రాళ్ళు రువ్విన నేరం మోపి అరెస్టు చేశారు. కాని వారెవరన్న ప్రాతిపదికమీద అరెస్టులు తీసుకున్నారో వదిలేశారు.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, డిసెంబర్ 14:

ప్రారంభం ధర	26.90
ముగింపు ధర	

సిగరెట్ కాల్చే మీకు మా ధన్యవాదాలు

నాణ్యత గలదనీ, స్వదేశీ వస్తువనే అభిమానంతోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు. ఎంత బత్తిడి కలిగినా, ఎందరు నిరుత్సాహపరచినా, గర్వంతోనూ, స్థిర నిశ్చయంతోనూ మా సిగరెట్టునే సదా వాడుతూ వచ్చారు.

కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కాలేదు మన దేశంలోనే తయారయి, విదేశాలవని అపోహ కలిగించే సిగరెట్లు, ఖరీదు హెచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కానక్కర్లేదని మీరు గ్రహించారు. అంతే కాదు, మన దేశంలోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సాధన సంపత్తి— మనుషులు, ధనం, వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు. ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా, మనకు ఎంతో ముఖ్యమైన విదేశ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు.

ఆదర్శప్రాయులైన మీ మీదా, నానాటికీ మిమ్మల్ని అనుసరించేవారి మీదా శైశవావస్థలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది.

మీకు మరింత బాగా సేవ చేసి, స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము బద్ధకంకణులమై వున్నాము.

గోల్డెన్ టుబాకో కంపెనీ (ప్రయివేట్ లి.) బొంబాయి-56.

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT.61.TEL. Greens' Advtg.

సమైక్యాంధ్ర పై వివాదం

వ్యాఖ్యలపై డి.వి.సి. రెడ్డి విచారం

ముఖ్యమంత్రి విమర్శకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 14. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. డి. వి. సి. రెడ్డి, విశ్వవిద్యాలయాల సమగ్ర బిల్లు లకు సంబంధించి డిసెంబరు 8 వ తేదీన తాము చేసిన ప్రకటనలో వివాదాలు రేగి గూర్చి చేసిన వ్యాఖ్యకు వివరం వ్యక్తం చేశారు.

తమ ప్రకటనపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రస్తావించి, ఈ విషయంలో తప్పనిసరి అయినా కష్టపెట్టి ఉంటే అందుకు విచారిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ఆరోపించినట్లుగా చేసిన నాయకత్వాన్ని "పంచుకునే లేదా రెచ్చగొట్టే" వ్యాఖ్యలేమీ తాము చేయలేదని శ్రీ రెడ్డి వివరించారు.

శ్రీ రెడ్డి తమ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు: "డిసెంబరు 8 వ తేదీన నేను చేసిన ప్రకటనను మరోసారి, పరిశీలించమని ఆ మర్నాడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముఖ్యమంత్రి చేసిన సూచనను మన్నించి నేను నా ప్రకటనను జాగ్రత్తగా పరిశీలించాను. దేనినాయకత్వాన్ని కించుపరచే లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలేవీ అందులో వాకు కనిపించలేదు. అంతేగాక విశ్వవిద్యాలయాల స్వయం నిర్ణాయక ప్రతిపత్తికి సంబంధించిన ప్రధాన సమస్యల విషయంలో ప్రధానమంత్రి, కేంద్రవిద్యామంత్రి వ్యవహరించిన తీరు పట్ల నాకు గల గౌరవభావాన్ని వ్యక్తం చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నాను. అయితే ఇటీవల రాష్ట్రప్రభుత్వం, విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులను శాసన సభలో ప్రవేశపెట్టినప్పుడు, ఆ బిల్లులపై రెచ్చగొట్టేలా ఎన్నో విమర్శలు వెల్లడించకుండా ఆ బిల్లులు లోపభూయిష్టమైనవి ప్రధానంగా ఇవ్వబడ్డాయని నిస్సందేహంగా అనిపిస్తుంది.

"ఇటీవలి వ్యాఖ్యల గూర్చి నేను చేసిన వ్యాఖ్యలలో "బుజిస్తుంది" అన్న పదాన్ని నుర్చి పొరపాటుగా వాడాను. ఈ పదప్రయోగం తలపెట్టినట్లుగా నా మిత్రులందరి మనస్సులను నా కష్టపెట్టి ఉంటే అందుకు నేను విచారం వ్యక్తం చేస్తున్నాను."

ముఖ్యమంత్రికి వి. పి. రాఘవాచారి విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 14 : విశ్వవిద్యాలయ సవరణ బిల్లులను రాజకీయ సమస్యగా చేసి బయటి రాష్ట్రంలోని మాదు విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులను రెచ్చగొట్టేలా ఎన్నో విమర్శలు వెల్లడించకుండా ఆ బిల్లులు లోపభూయిష్టమైనవి ప్రధానంగా ఇవ్వబడ్డాయని నిస్సందేహంగా అనిపిస్తుంది.

"ఇటీవలి వ్యాఖ్యల గూర్చి నేను చేసిన వ్యాఖ్యలలో "బుజిస్తుంది" అన్న పదాన్ని నుర్చి పొరపాటుగా వాడాను. ఈ పదప్రయోగం తలపెట్టినట్లుగా నా మిత్రులందరి మనస్సులను నా కష్టపెట్టి ఉంటే అందుకు నేను విచారం వ్యక్తం చేస్తున్నాను."

ముఖ్యమంత్రికి వి. పి. రాఘవాచారి విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 14 : విశ్వవిద్యాలయ సవరణ బిల్లులను రాజకీయ సమస్యగా చేసి బయటి రాష్ట్రంలోని మాదు విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులను రెచ్చగొట్టేలా ఎన్నో విమర్శలు వెల్లడించకుండా ఆ బిల్లులు లోపభూయిష్టమైనవి ప్రధానంగా ఇవ్వబడ్డాయని నిస్సందేహంగా అనిపిస్తుంది.

"ఇటీవలి వ్యాఖ్యల గూర్చి నేను చేసిన వ్యాఖ్యలలో "బుజిస్తుంది" అన్న పదాన్ని నుర్చి పొరపాటుగా వాడాను. ఈ పదప్రయోగం తలపెట్టినట్లుగా నా మిత్రులందరి మనస్సులను నా కష్టపెట్టి ఉంటే అందుకు నేను విచారం వ్యక్తం చేస్తున్నాను."

తెన్నేటి విశ్వనాథం హర్షం

విశ్వవిద్యాలయ విద్యను సంబంధించిన సమస్యలను చర్చించేందుకు, ముఖ్యమంత్రులను కేంద్ర విద్యామంత్రిని, విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం, అంతర్విశ్వవిద్యాలయాల బోర్డు ప్రతినిధులను సమావేశపరచాలంటూ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటనపట్ల శ్రీ తెన్నేటివిశ్వనాథం హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ విశ్వనాథం తమ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు: "బోధనాభాష, విషయంలోనూ, విశ్వవిద్యాలయ విద్యకు సంబంధించిన ఇతర సమస్యల విషయంలోనూ అఖిల భారత విధానాన్ని రూపొందించుకోవాలని ముఖ్యమంత్రిచేసిన మాదన బాగుంది. ఒక రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో చదువుకున్న విద్యార్థులకు ఆ రాష్ట్రంలోనే కాక, దేశవ్యాప్తంగా కూడా ఉద్యోగం సంపాదించుకునే అవకాశం ఉండాలి కాబట్టి ఇలాంటి అఖిలభారత విధానం అవసరమవుతోంది.

అనుబంధ కళాశాలల అధ్యాపకుల విజ్ఞప్తి

అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘ కార్యవర్గం ఇటీవల సమావేశమై విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులను శాసన సభ ఆమోదించటంతో ఏర్పడిన పరిస్థితిని సమీక్షించి ఒక తీర్మానం చేసింది. సవరణ బిల్లులలో విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల నియామకం సెనేట్ స్వరూప-స్వభావాలు, తదితర విషయాలకు సంబంధించి ఉన్న ముఖ్యమైన అంశాలన్నీ లోగడ తాము వ్యక్తం చేసిన భావాలను పునరుద్ఘాటిస్తూ, వివాదగ్రస్తమైన ఈ అంశాలపై ప్రభుత్వం మరికొంత పరిశీలన జరిపేట్లు చేయవలసిందని కార్యవర్గం గవర్నర్‌కు విజ్ఞప్తి చేసింది.

మేరీస్టెల్లా కళాశాల నిధికి నృత్య ప్రదర్శనం

విజయవాడ, డిసెంబరు 14 : మేరీస్టెల్లా కళాశాల భవన నిర్మాణ నిధికి కుమారి ఎస్. విజయలక్ష్మి (సినీ నటి, మద్రాసు)చే రాజ కుమారిబాలికోలో ఈ నెల 19వ తేదీ ఆదివారం సాయంత్రం 7.30 గం. నుండి (టిక్కెట్లపై ముద్రించినట్లు 10 గం. అకు కాదు.) 10.30 గం. వరకు నృత్యప్రదర్శనం జరుగుతుంది.

గెజిటెడ్ సైన్సు పరీక్షాపత్రం

విజయవాడ విద్యార్థుల నిరసన : సమ్మె

విజయవాడ, డిసెంబర్ 14 : 7వ ఫారము సైన్సు పరీక్షా పత్రంలో 'సాలుపై' కేసంధరుకు మెప్పారు, కారణ విద్యార్థులు చేసిన సమ్మెను బయటపడ్డా లుక్కడ నిన్నటి నుండి గాంధి మున్సిపల్ హైస్కూల్‌లో 7వ ఫారం విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. నిన్నటి ఉపయోగం ఈ సమ్మె ప్రారంభమైంది. ఒక్క 7 వ ఫారం విద్యార్థులు మాత్రమే స్కూలుకు హాజరు కాలేదు. నిన్న సాయంత్రం 6 వ ఫారం విద్యార్థులు కూడా సమ్మెలో కలిశారు.

ఈ ఉదయం వారు పట్టణ వీధులలో నినాదాలు చేసుకుంటూ ఊరేగింపు చేశారు. ఈ ఉదయం మిగతా క్లాసుల విద్యార్థులు కూడా అంతగా క్లాసులకు హాజరైనట్లు లేదు. రాష్ట్రమున్న విద్యార్థులు రానివ్వకుండా అడ్డుకున్నట్లుగా అందు పట్ల పోలీసు అధికారులకు విన్నవించి చేశారని తెలుస్తోంది.

విజయవాడ పట్టణంలో 7వ ఫారం ఉన్న హైస్కూలు గాంధి మున్సిపల్ హైస్కూలు ఒక్కటే.

1960లో 7వ ఫారాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుండి కూడా సైన్సులో 'ఛాయిస్' ఎప్పుడూ లేదు. మిగతా పట్టణాలలో ఎలా ఉన్నా సైన్సు విషయంలో పరిపూర్ణ జ్ఞానం ఉండాలనేలా ఈ జ్ఞానం ఉండకూడదని విద్యావిధానాన్ని రూపొందించిన వారి అభిప్రాయమట.

అయితే విద్యార్థుల వాదం ఏమంటే 7వ ఫారాన్ని పి. యు. సితో సమానం అని చెప్పినప్పుడు, పి. యు. సి.లో సైన్సు పరీక్షా పత్రంలో 'ఛాయిస్' ఉన్నప్పుడు 7వ ఫారానికి ఎందుకు లేక పోవాలిఅని. ఈవిషయం విచారించగా ఉపాధ్యాయ సంఘం వారు అంతవరకే యీ విషయం ప్రభుత్వ టెక్నికల్ నివేదిక ద్వారా తెచ్చారని పి. యు. సి. విద్యార్థులు అన్నీ సబ్జెక్టులు విభిన్నంగా చదువుకున్నారేగాని, వారికి అభిమానమైన సబ్జెక్టులను వారు నిర్లక్ష్యంచుకోవచ్చునని, ఇటువంటి పొరపాటు 7వ ఫారం విద్యార్థులకు లేదని, 7వ ఫారం విద్యార్థులు అన్ని సబ్జెక్టులు విధిగా చదివి పరీక్షలలో ఉత్తీర్ణులు కావాల్సిందేనని యీ విధంగా 7వ ఫారం విద్యార్థులకు, తమతో సమానంమని చెప్పబడుతున్న పి. యు. సి. విద్యార్థులకున్న సౌకర్యాలు లేక పోతున్నాయని వారు తమ వినతికలలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

దానికి తోడు ఇదివరకే నెల్లూరులో విద్యాశాఖ డైరెక్టరుకు విద్యార్థులు ఒక వినతిపత్రం సమర్పించినట్లు, దానిమీద డైరెక్టరు ఈ విషయం ఆలోచించటానికి ఒక ఉపసంఘాన్ని నియమించినట్లు కూడ తెలుస్తోంది. ఆ ఉపసంఘంలో విజయవాడలోని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కూడ ఒక సభ్యులైనట్లు అందువల్ల వారు యీ విషయంపై సమగ్రమైన విషయ సేకరణ చేస్తున్నట్లు తెలుస్తోంది.

గాంధి మున్సిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో మాట్లాడుతూ విద్యార్థులకు తాము ఈ విషయాన్ని అధికారులు త్వరలో పరిశీలన చేయగలరని, పాటశాల అధికారులు కాని, స్థానిక విద్యాశాఖాధికారులు కాని,యీ విషయంలో చేయ కలిగింది ఏమీలేదని, విద్యార్థులు క్లాసులకు హాజరు కాకపోతే, ప్రభుత్వం 'ఛాయిస్' యిచ్చినా పరీక్షా పత్రాలకు పరిగా పనూ ధాసం వ్రాసే స్థితిలో ఉండరని అందువల్ల సమ్మె విరమించమని నచ్చ చెప్పామని, పరిస్థితులు ఒకటి రెండు రోజులలో మెరుగు కాగలవని ఆశాభావం ప్రకటించారు.

క్రమశిక్షణ ఆవశ్యకత

పౌరశిక్షణ శిబిరం స్నాతకోత్సవంలో వివరణ

విజయవాడ, డిసెంబర్ 14 : "నేటి అత్యవసర పరిస్థితిలో ఏ మాత్రం పొలు మాటికగా ఉండకూడదు. క్రమశిక్షణలో తయారై ఉండాలి అనే భావం కలుగచేస్తే తప్ప మనం ఎదుర్కొంటే అవాంతరాన్ని తట్టుకోటానికి సిద్ధంగా ఉండలేం" అని నిన్న యువకుడు కళాశాలలో జరిగిన పౌరశిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న వారికి ప్రదాను స్నాతకోత్సవం చేస్తూ రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ మీర్ లష్కర్ అలీఖాన్ ఉద్ఘాటించారు. రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఈ సభలో ప్రసంగిస్తూ ఐచ్ఛికంగా పౌరశిక్షణ పొందటానికి యువకులను ప్రోత్సహించిన పౌరశిక్షణ కమిటీని, జిల్లా కలెక్టరును అభినందించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కుప్పురావు శిక్షణ అనుభవాలను కార్యక్రమాన్ని వివరించారు.

పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ అధ్యక్షత వహించారు. లక్ష్మణ ప్రదర్శనలు కూడ జరిగాయి.

శ్రీయుతులు కె. ఎల్. రావు (కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి) జయకర్ పి. జాన్‌సన్ (జిల్లా కలెక్టరు), జి. ఎన్. రాజు, కాకర్ల భావనారాయణశాస్త్రి మొదలగు ప్రముఖులు హాజరైనారు.

నేపాల్ రాజదంపతులు పుదుచ్చేరికి రాక

పుదుచ్చేరి, డిసెంబర్ 14 : నేపాల్‌రాజు మహేంద్ర, రాణి రత్న, నేటి ఉదయం, ప్రత్యేక రైలులో రామేశ్వరం నుంచి యిచ్చటకు వచ్చారు.

రైలు స్టేషను వద్ద, వేలాది ప్రజలు వారి రాజదంపతుల రాకను హర్షం ప్రకటిస్తూ గౌరవ సూచకంగా రాజదంపతులను అభినందించారు.

పి. ఎస్. 480 బంబ్ భారతకు అమెరికా గోధుమలు బట్టలుకి సంబంధించిన ఒప్పందం పత్రాలు ఢిల్లీలో పరస్పరం మార్చిన జరిగినప్పుడు తీసిన ఈ ఫోటోలో అమెరికా రాయబారి శ్రీ బవుల్స్, కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ భూతలింగంగార్లను చూడవచ్చు.

పట్టభద్రుల నియోజక వర్గాల ఓటర్ల జాబితా

ఇండియన్ మెడిషన్ బోర్డు డిప్లోమాలు కలవారికి స్థానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 14 : ఆంధ్రప్రదేశ్ ఇండియన్ మెడిసిన్ బోర్డు ఇచ్చే ఆయుర్వేద డిప్లమాలను, పట్టభద్రుల నియోజక వర్గం నుంచి జరగే ఎన్నికల నమోదిత్రం, భారత విశ్వవిద్యాలయాల పట్టభద్రులతో సమానమైన విద్యార్హతలుగా పరిగణిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. జి. సి. ఎ. ఎం., జి. సి. యు. ఎం., బి. ఎ ఎం. ఎస్., బి. యు. ఎం. ఎస్.

పై విద్యార్హతలు కలిగిన వారందరూ, నిర్ణీత విధంగా దరఖాస్తు చేసుకుని, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి తాలూకు పట్టభద్రుల నియోజక వర్గాల ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదు చేయించుకోవచ్చు.

భారత ప్రతినిధి జవాబు

(1 వ పేజీ తరువాయి)

ద్యం కలుగలేదు.

పాత్రగ్రామఘోను రికార్డు

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రెచ్చగొట్టాలను విన్న ఒక ఆసియన్ ప్రతినిధి "ఇది పాత్రగ్రామఫోను రికార్డే"నని వ్యాఖ్యానించారు

శ్రీ అయూబ్‌ఖాన్ నిర్బంధ ఒప్పందం ప్రతిపాదనను రెండు షరతులలో చేశారని భారతీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మొదటగా కాశ్మీర్ విషయంలో భారత్ పాకిస్తాన్‌కు లొంగిపోవాలి రెండవది ఏ ఇతరవివాదానికైనా పరిష్కార్యార్థం భారత్ ఆ గీరిని చాటి అయూబ్ తెలిపారు. అంటే పాకిస్తాన్ కనుక కాశ్మీర్‌ను పొందజాలకపోయినట్లయితే తన లక్ష్యాన్ని సాధించుకోవడానికి అది బలప్రయోగానికి దిగడానికి కూడా వెనుకాడదని శ్రీ అయూబ్‌ఖాన్ పెట్టి రిమ్నన్నారన్న భావం ఈ ప్రతిపాదనలో ధ్వనిస్తోంది.

సోవియట్, తూర్పు ఐరోపా రాజ్యాంధ్యత్వప్రతినిధులను మరొక విషయం ఆశ్చర్యాన్ని కలుగజేసింది. పాకిస్తాన్‌కోసం భారత్—పాక్ నాయకులమధ్య తాష్కెంట్‌లో ఏర్పాటు చేసిన సమావేశాన్ని గురించి శ్రీ అయూబ్‌ఖాన్ ప్రస్తావించకపోవడం వారికి ఆసంతృప్తిని కూడా కలుగజేసింది.

పాక్—చైనాల సంబంధాల ప్రాముఖ్యాన్ని అధ్యక్షుడు జాన్‌సన్ నొప్పించే ఇతర విషయాలను గురించి శ్రీ అయూబ్ తగ్గించి చెబుతారని పాశ్చాత్య పరిశీలకులు మొదట గానే భావించారు.

భారత్ ప్రతినిధి జవాబు

పాకిస్తాన్ అధ్యక్షుడు తన ప్రసంగాన్ని పూర్తిచేసి వెళ్ళిపోయిన తర్వాత, ఆ ప్రసంగానికి జవాబివ్వడానికి అనుమతించ బడినందిగా భారత ప్రతినిధి శ్రీ పార్థసారథి సభవారిని కోరారు.

శ్రీ పార్థసారథి మాట్లాడుతూ, భారత్‌లో అంతర్భాగమైన కాశ్మీర్‌లోని ప్రజలపట్ల శ్రీ అయూబ్‌ఖాన్ వ్యక్తం చేసిన ఆందోళన అసందర్భమూ, అనుచితమూ అని చెప్పారు.

శ్రీ అయూబ్‌ఖాన్ ప్రస్తుత పరిస్థితిని పక్షపాత దృష్టితో చిత్రీకరించారని, ఇది సమితిని తప్పు దోవ పట్టించేదిగా వుందని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడి ప్రసంగం ధోరణి, ఉభయదేశాల మధ్య సంప్రతింపులకు అవసరమైన మైత్రి పూర్వకమైన వాతావరణాన్ని సృష్టించడానికి ఏ మాత్రం తోడ్పడ బోదని ఆయన తెల్పినారు.

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ మధ్య త్వరలో తాష్కెంట్‌లో జరుగనున్న సమావేశాన్ని గురించి, సమావేశం పట్ల తమ వైఖరిని మరొక్కసారి ప్రధాని శాస్త్రి పార్లమెంటులో చేసిన ప్రకటన గురించి శ్రీ పార్థసారథి వివరించారు. శ్రీ అయూబ్‌ఖాన్‌నైనాసరి, శ్రీ శాస్త్రినైనాసరి ఎంత లేదా గందో అయన చూపించారు. పాకిస్తాన్ అధ్యక్షుడు తన ప్రసంగంలో తాష్కెంట్ సమావేశాన్ని గురించి ఆయన ప్రస్తావించని విషయాన్ని ఆయన సభవారికి గుర్తు చేశారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కనుక మామూలు ధోరణిలో కాకుండా భారత్, పాకిస్తాన్ వివాదాన్ని గురించి మాట్లాడివుట్లయితే ఇదివరకటి సంప్రదాయం ప్రకారం తప్పు జవాబును యివ్వవలసి ఉంటుందని శ్రీ పార్థసారథి అంతకుముందే సభాధ్యక్షుడు అయిన సివాన్ ఫన్‌పాలీ (టర్కీ) కి స్పష్టం చేసేశారు.

క్యూబా అధ్యక్షుడు 1962 లో సర్వప్రతినిధి సభలో అమెరికాను విమర్శిస్తూ ప్రసంగించారు.

క్యూబా అధ్యక్షుడు వెళ్ళిపోయిన తర్వాత అమెరికాప్రతినిధి శ్రీ ఆడ్లాయ్‌స్టీవెన్‌సన్ తేలిక ప్రసంగానికి తన సమాధానాన్ని యిచ్చారు. ఇదే సంప్రదాయాన్ని భారత్ నిన్న అనుసరించింది.

శ్రీ పార్థసారథి తన ప్రసంగంలో, యిలా అన్నారు: "ఒక దేశం అధినేతను ఈ సంస్థ సమావేశంలో ప్రసంగించడానికి ఆహ్వానించినప్పుడు ఆ అధినేత తన దేశానికి, మరొక సభ్యదేశానికి మధ్యగల వివాదాలను గురించి కాక, రాజనీతిజ్ఞతతోను, ఘనమైన పద్ధతిలోను మాట్లాడడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం. కాని పాకిస్తాన్ అధ్యక్షుడు ఆలాగాక ఈ సభలో ప్రసంగించినప్పుడు మా దేశంతో తమకు గల విభేదాలను గురించి ఎక్కువగా పేర్కొనడం చాలా వివాదించవలసిన విషయం.

"జమ్మూ కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం. అక్కడి ప్రజలు— ముస్లింలు,హిందువులు, సిఖ్కులు, బౌద్ధులు క్రైస్తవులు తదితరులు— మా అధునిక, పురోహిత ప్రజాస్వామ్య వ్యవస్థలో సకల స్వేచ్ఛలు సమాన హక్కులు గల పౌరులు. ఇలాంటి జమ్మూ— కాశ్మీర్‌ను గురించి పాకిస్తాన్ అధ్యక్షుడు తమ ప్రసంగంలో ప్రస్తావించారు. "జమ్మూ కాశ్మీర్ ప్రజలు తమ భవిష్యత్తును గురించివిలాంటి పొరబాటుకు తావులేని విధంగా నిర్ణయం తీసుకున్నారు. కాని ఆ ప్రజల భవిష్యత్తును గురించి పాకిస్తాన్ అధ్యక్షులు 'ఏంతో ఆందోళనను' వ్యక్తం చేశారు. ఇది వాంఛనీయమూ కాదు, సమంజసమూ కాదు. "సార్వభౌమాధికారం, స్వతంత్ర ప్రతిపత్తిగల దేశాలలోని అంతర్భాగంగా ఉన్న ప్రాంతాలకు స్వయం నిర్ణయాధికారం సూత్రాన్ని వర్తింపజేయడం జాతుల విచ్ఛిత్తికి, సంక్షోభానికి అవరిష్కారానికి దారితీయగలదని, సభలోని గౌరవనీయులైన సభ్యులందరికీ తెలుసు.

"పాకిస్తాన్ అధ్యక్షుడు పక్షపాత బుద్ధితో చేసిన ప్రకటన సమితి సభ్యులను పూర్తిగా తప్పు దోవ పట్టించేలాగా ఉంది. ఈ ఏడాది ఆగస్టు అయిదవ తేదీన పాకిస్తాన్ భారత భూభాగంపై దురాక్రమణ జరిపిన ఫలితంగా (ఈ విషయాన్ని ప్రపంచ రాజ్యాలన్నీ గుర్తించే ఉన్నాయి), సంభవించిన దురదృష్టకరమైన సంఘటనలను పాక్ అధినేత తంత్రకిందులు చేసి చెప్పారు.

"రెండు పొరుగు దేశాలమధ్య గల విభేదాలను శాంతియుతంగా, మైత్రి పూర్వకంగా పరిష్కరించుకోడానికి అవసరమైన సానుకూలవాతావరణాన్ని సృష్టించడానికి, పాకిస్తాన్ అధ్యక్షుడు చేసిన ప్రసంగధోరణి ఏమాత్రం తోడ్పడదని చెప్పడానికి విచారిస్తున్నాను. మా ప్రధానమంత్రికి, పాకిస్తానీ అధ్యక్షునికిమధ్యకొందరిలో జలలో తాష్కెంట్‌లో చర్చలు జరుగనున్న విషయం గౌరవనీయులైన సభ్యులకు తెలుసును.

"మా ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తాష్కెంట్ సమావేశాన్ని గురించి ఇటీవలనే ఒక ప్రకటన చేశారు. అయితే పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌మాత్రం కనీసం దానిని గురించి ప్రస్తావించనైనా లేదు."

అమెరికా గోధుమల సప్లయి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 : భారతదేశ సత్వర ఆహార అవసరాలను ఎదుర్కొనేందుకు, అమెరికా ఆదనంగా 15 లక్షల టన్నుల అదనపు ధాన్యాలు సరఫరాచేయడానికి భారత్, అమెరికాలు ఈ నెల 10 వ తేదీన ఇక్కడ పరస్పరం పత్రాలు, మార్పిడి చేసుకున్నాయి.

1964 సెప్టెంబర్ 30 వ తేదీ పి. ఎల్. 480 ఒప్పందానికి అనుబంధంగా ఈపత్రాలు పరస్పరం మార్చుకోవడమన్నారు. ఈ ఒప్పందం క్రింద యిచ్చే 15 లక్షల టన్నుల ఆహార ధాన్యాల విలువ రూ. 41.67 కోట్లమేరకు వుంటుంది.

పిటిషన్ క్రియాంద్వారా పప్పే రూపాయలలో దాదాపు 80 శాతం, భారత్ అర్థిక సాయం అభివృద్ధికి సెలక్టేల్ ఇండస్టేశాలు అంగీకార యోగ్యమైన ప్రాజెక్టులను దీర్ఘకాలిక బుణాలుక్రింద అమెరికా యిచ్చేందుకు వీలుగా పరస్పరం మార్పుచేసుకున్న పత్రాలలో అవకాశం కల్పించారు.

భారతప్రభుత్వ అర్థికవ్యవ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం, భారత్‌లోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బవుల్స్ ఈ పత్రాలను పరస్పరం మార్చిడి చేసుకొన్నారు.

ఈ సందర్భంలో జరిగిన ఉత్సవంలో శ్రీ బవుల్స్ ప్రసంగిస్తూ,భారతదేశ దీర్ఘకాల ఆహార సమస్యలను గురించి అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ పరిశీలిస్తున్నారని, భారత్ ప్రభుత్వం ఈ విషయంలో మరింతగా చర్చలు జరపగోరుకున్నారని తెల్పారు. అందుకే సంప్రతింపులకోసం భారత వ్యవసాయశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంను అమెరికాకు ఆహ్వానించినట్లు శ్రీ బవుల్స్ వివరించారు.

ఈ సందర్భంలో హాజరైన శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ బవుల్స్‌ద్వారా అధ్యక్షుడు జాన్‌సన్‌కు కృతజ్ఞతలు అందజేశారు.

సాధ్యమైనంతత్వరలో ఆహారరంగంలో స్వయంసమృద్ధి సాధించేందుకు భారత్ కృషి చేస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం పునరుద్ఘాటించారు. 1970—71 నాటికి ఈ లక్ష్యం సాధించాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు.

* * క్రీడారంగం * *

వాలీబాల్‌లో హైదరాబాద్ పోలీసు జట్టు గెలుపు

తిరుమేర్డం, డిసెంబర్ 14: కె. జి. మీనన్ గోల్డ్‌కప్ కోసం ఇక్కడ జరుగుతున్న వాలీబాల్ ఫైనల్‌లో హైదరాబాద్ పోలీసుజట్టు నిన్న కేరళ స్పోర్ట్స్ జట్టును 15—7, 15—3, 15—11 పాయింట్లతో పోడించింది.

భారత్‌లో ఫుట్‌బాల్ అట్టమాణాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: భారతలో ఫుట్‌బాల్ ప్రమాణాలు పెరుగవచ్చని, అని రష్యా ఫుట్‌బాల్ జట్టు నాయకుడు శ్రీ లతెర్నాండర్ స్టెర్లాస్టిన్ నిన్న ఇక్కడ అన్నారు. అయితే సాంకేతికంగా కొన్ని లోపాలు కలవని అయన చెప్పారు.

అంతర్జాతీయ హాకీ పోటీలు వాయిదా

భారత హాకీ సమాఖ్య కార్యవర్గం నిర్ణయం

బెంగుళూరు, డిసెంబర్ 13: జనవరిలో జరుపదలచుకొన్న అంతర్జాతీయ హాకీ పోటీలను, వేలంలో ప్రస్తుతం నెలకొనివున్న అస్థిరమైన పరిస్థితి దృష్ట్యాను, అసౌకర్యకరమైన పరిస్థితి దృష్ట్యాను వాయిదా వేయడానికి భారత హాకీ సమాఖ్య కార్యనిర్వాహకవర్గం నిన్న ఇక్కడ నిర్ణయించింది.

కార్యనిర్వాహకవర్గం సమావేశానికి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అబ్దుల్‌కుమార్ అధ్యక్షత వహించారు.

ఒలింపిక్ పోటీలకు 1966 డిసెంబర్ బాంకాక్‌లో జరిగే ఆసియా క్రీడోత్సవాలలోను పాల్గొనే నిమిత్తం ఎటిమ్మంతమైన భారత్ జట్టును తయారు చేయాలన్న పథకం అతిశయకర పరిస్థితుల్లో తారుమారయినది. పోటీలలో పాల్గొనడం మాదు ఎలాగున్నా జట్టును మాత్రం తయారు చేయడానికి కార్యవర్గం నిశ్చయించింది.

ఇందుకోసం 1966 ఫిబ్రవరి నెలలో జాతీయహాకీ పోటీ ను నిర్వహిస్తారు. నిర్వహణ స్థలాన్ని మాత్రం నిర్ణయించలేదు. ఈ పోటీ ను తమ ప్రాంతాలలోనిర్వహించవలసిందిగా మహారాష్ట్ర, హైదరాబాద్ సంఘాలు అహ్వానించాయి. ఇతర సంఘాలు అభిప్రాయాలను కూడా తెలుసుకొని స్థలాన్ని నిర్ణయిస్తారు.

జాతీయ పోటీ ముగిసిన తర్వాత భారతజట్టును ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు పంపడానికి కార్యవర్గం సంకల్పించింది.

సెలెక్షన్‌కమిటీ అధ్యక్షుడు శ్రీనగర్‌వాలా రాజీనామా చేశారన్న వార్తలను కార్యవర్గం ఖండించింది.

నర్సాపురంలో అంతర్ కళాశాలల ఆటల పోటీలు

నర్సాపురం, డిసెంబర్ 13: ఈ నెల 8, 9 తేదీలలో నర్సాపురం కళాశాలలో ఈక్రింది ఆటలలో నిర్వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్‌కళాశాలల (సీ మండలం) పోటీ లో దిగువ పేర్కొన్న కళాశాలలు ప్రథమ, ద్వితీయ స్థానాలలోవచ్చాయి.

బాస్కెట్‌బాల్: (1) పి. ఆర్. ఆర్. కళాశాల, నిడదవోలు (2) నర్సాపురం కళాశాల, నర్సాపురం.

వాలీబాల్: (1) ఎస్. ఆర్. ఆర్. పి. వి. ఆర్ కళాశాల, విజయవాడ, (2) నర్సాపురం కళాశాల, నర్సాపురం.

ఫ్యాన్సీడ్రిల్: (1)పి.ఆర్ ఆర్. కళాశాల, నిడదవోలు. (2) ఎస్. ఆర్. ఆర్. పి. వి. ఆర్. కళాశాల, విజయవాడ.

హైదరాబాద్ క్రికెట్ విపరాలు

హైదరాబాద్, డిసెంబర్ 13: హైదరాబాద్ జట్టు మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్‌పోటీలో రెండవ రోజుగా నిన్న ఆట ముగిసేసమయానికి హైదరాబాద్‌జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది.

ఫుట్‌బాల్‌లో భారత్‌పై రష్యా విజయం

బొంబాయి, డిసెంబర్ 13: ఇక్కడ జరిగిన ఫుట్‌బాల్ పెస్టులో రష్యా ఫుట్‌బాల్ సమాఖ్య xi జట్టు నిన్న భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య xi జట్టును ఒకే ఒక గోలుతో పోనించింది.

జనవరిలో నేషనల్ గేమ్స్‌పోటీలు

బెంగుళూరు, డిసెంబరు 13: బెంగుళూరులో జనవరి 19 నుంచి 23 వరకు నేషనల్ గేమ్సు పోటీలు జరుగుతాయని వైజయంతి రాష్ట్ర ఒలింపిక్ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. చిక్క పెయ్య ప్రకటించారు.

మరి సంవత్సరాలలోపు వయస్సుకల బాల బాలకులందరూ పాల్గొనే ఈ ఆటల పోటీలో బరువులు ఎత్తడం, 'భారతశ్రీ' పోటీలుకూడా వుంటాయని ఆయన చెప్పారు.

బొంబాయి, డిసెంబర్ 13: లండన్ పాటశాలల xi జట్టుకు భారత్ పాటశాలల xi జట్టుకు మధ్య ఇక్కడ బాల్బాలార్డ్ స్టేడియంలో జరిగిన క్రికెట్ పోటీ డ్రా అయింది.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిసెంబర్ 14: కె.

విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వేచ్ఛనుండాలి

ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే శాసనసభల జోక్యం తగునని రామస్వామిఅయ్యర్ సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 14:

ఉన్నత విద్యకు సంబంధించిన మౌలిక విధానాలను రూపొందించడంలోను, వాటిని అమలు జరపడంలోను సాధారణంగా విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వేచ్ఛ వుండాలని, అసాధారణ పరిస్థితులలో మాత్రం శాసన సభలుకూడా ఈ విధంగా విద్యావిధానాలు రూపొందించే పద్ధతిని అవలంబించాలని అంతర్విశ్వవిద్యాలయాల బోర్డు అధ్యక్షుడు డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి వ్రాసిన లేఖలో డాక్టర్ రామస్వామి అయ్యర్ పై అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ లేఖను అంతర్విశ్వవిద్యాలయాలబోర్డు కార్యదర్శి శ్రీ అమృత్‌సింగ్ నేడిక్కడ విడుదల చేశారు.

డాక్టర్ రామస్వామి అయ్యర్ తమ లేఖలో ఇంకా ఇలా పేర్కొన్నారు: గత 16 సంవత్సరాలలో భారత్‌లో పెక్కు విశ్వవిద్యాలయాలకు వైస్‌ఛాన్సలర్‌గా పనిచేసిన అనుభవాన్ని విశ్వవిద్యాలయం స్వతంత్ర ప్రతిపత్తి సమస్యను, అటువంటి స్వతంత్ర ప్రతిపత్తి పరిమితులను నిర్వచించే సమస్యను పెక్కు సందర్భాలలో పరిశీలించిన అనుభవాన్ని పురస్కరించుకొని నేను ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన శాసనాన్ని వాస్తవదృష్టితో పరిశీలించగలనని, వైస్‌ఛాన్సలర్‌కువుండే అధికారాలు దుర్వినియోగపడే అవకాశం వుండకుండా చూడగలనని హామీ ఇస్తున్నాను. అదేసమయంలో తమ ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన ఇతర రంగాలలో శాసనసభలు, పాలకమండళ్లు తప్పులు చేసి అవకాశంకలదని విద్యాసంస్థలాలోకించే అటువంటి రంగాలకుకూడా రాజకీయ పత్రికలు, ప్రభావాలు వెంకొని వున్నవని గుర్తించగలుగుతున్నాను."

అమృత్‌సింగ్ ప్రకటన

విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి అంటే అర్థం "ఏవరు బోధించాలి, ఎవరికి బోధించాలి, ఏమి బోధించాలి, ఎలా బోధించాలి" అన్నది నిర్ణయించుకోవడమని అంతర్విశ్వవిద్యాలయాలబోర్డు కార్యదర్శి శ్రీ అమృత్‌సింగ్ నిర్వచనం ఇచ్చారు.

ఆయన ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తిని గురించి కొద్దిమాటలలో వివరించడం కష్టమని అన్నారు.

ప్రభుత్వం అభిప్రాయాలను విశ్వవిద్యాలయాలు తోసివుచ్చిన పందర్భాలు ఎన్నడూ తటస్థపడలేదని, అధికారాలకోసం శాసనం చేస్తూ, ఆ అధికారాలు వినియోగింపబడవని చెప్పడం 'పరియైనదికాదని' ఆయన అన్నారు.

శాసనంలో పొందిపరచిన అధికారాలలో, వైస్—ఛాన్సలర్‌ను తొలగించే అధికారంతో పాటు, మరొక అభ్యంతరకరమైన నిబంధన కూడా కలదని, అది ఎమెర్జెన్సీ కలాశాలలో ఉపాధ్యాయుల పర్యేమ స్థితిగతులకు సంబంధించిన నిబంధనలను రూపొందించే అధికారం ప్రభుత్వం చేతులలో వుండడమని ఆయన అన్నారు.

"ప్రభుత్వానికి సర్వాధికారాలు వున్నాయి. అయితే అధికారాలను ఉపయోగించేందుకు మార్గం వుంది. ఇక్కడ ప్రభుత్వం పొరపాటు చేస్తున్నట్టే మేము అభిప్రాయపడుతున్నాము" అని ఆయన చెప్పారు.

భారత రాష్ట్రపతిని తొలగించే అధికారాలు కూడా వున్నప్పుడు, వైస్—ఛాన్సలర్‌ను తొలగించే అధికారం ఎందుకు వుండకూడదన్న ముఖ్యమంత్రి వాజపేయికు ఆయన సమాధానం చెబుతూ, మనం పశ్చిమరాజ్యాలను పెక్కుదృష్టాంతాలలో అనుకరిస్తామని, ఈ విషయంలో కూడా ఎందుకు అనుకరించరాదని, పశ్చిమఖండం — మొత్తంలో ఎక్కడా ఆటువంటి అధికారాలు లేవని అన్నారు.

ఆంధ్ర, వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలకు అంతర్విశ్వవిద్యాలయాలబోర్డు సంబంధం రద్దుచేయాలన్న నిర్ణయం బోర్డు తీసుకోలేదని ఆయన వివరించారు. ప్రభుత్వం చేసిన తప్పులకు విద్యార్థులను ఎందుకు శిక్షించాలని ఒకరు అడిగిన ప్రశ్నకు ఆయన స్పష్టంగా సమాధానమిచ్చారు.



ప్రధాని శ్రీ శాస్త్రి హైదరాబాద్‌లో రామగుండంప్రభుత్వంవద్ద ఈనెల 11న భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాన్ని ప్రారంభించినప్పటి దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

కాశ్మీర్ పై అయూబ్ అభ్యర్థన

(1వ పేజీ తరువాయి)

అయూబ్‌ఖాన్ నే డిక్కడకి వచ్చారు.

అయూబ్ విమానం వైట్‌హౌస్ ఏమీ వంలోని ఆండ్రూస్ సైనిక విమానకేంద్రంలో దిగింది. అక్కడినుంచి హెలికాప్టర్‌లో వైట్ హౌస్‌కు వెళ్లారు. అక్కడ జాన్సన్ స్వాగతం చెప్పారు

ఉభయుల మధ్య జరిగే చర్చలలో ప్రధానాంశాలలో ఒకటి అయిన కాశ్మీర్ సమస్యను జాన్సన్ తమ ప్రాగతంలో పేర్కొనలేదు.

పాకిస్తానీయులు శీఘ్రంగా సాధించిన అభివృద్ధికి అమెరికనులు హర్షిస్తున్నారని, గత ఏడేళ్లలోపు పాకిస్తాన్ అభివృద్ధికి ప్రధాన కారకులయిన అయూబ్‌ఖాన్ పట్ల అమెరికన్ ప్రత్యేక గౌరవం ఉన్నదని జాన్సన్ చెప్పారు.

ఉభయులకు సమిష్టి విషయాలు చాలా ఉన్నాయని, వివిధాలు కూడా ఉన్నాయని, అయితే ఉభయులకు ఐక్యం జేసే అనుబంధాలు పటిష్టంగా ఉన్నాయనే తాము విశ్వసిస్తున్నామని అన్నారు.

ఉభయ దేశాలు తమ తమ విధానాలతో తమ ప్రజలకు సంపూర్ణ జీవనాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నాయనీ, ఈ విషయంలో పాకిస్తాన్ కృషిని తమ దేశం హర్షిస్తున్నదనీ, ఆ దేశానికి సహాయం చేయదలచిందనీ అన్నారు. మన కృషి సాఫల్యం కావడం ఒక్క ఆసియాలో కాక, ప్రపంచ అంతటా శాంతిని పురస్కరించడంపైనే ఆధారపడి ఉన్నాయన్నారు.

ఈ లక్ష్యాల సాధనకు తమ చర్చలు ఉపకరించగలవనుకుంటున్నామన్నారు. అయూబ్ ఖాన్‌ను మిత్రునిగా జాన్సన్ పేర్కొన్నారు.

—:o:—

జాన్సన్‌తో అయూబ్ చర్చించే అంశాలు

వాషింగ్టన్ డిసెంబర్ 14, అమెరికా, పాకిస్తాన్‌లమధ్య సంబంధాలు పటిష్టంచేసుకోడానికి, భారత ఉపఖండంలో శాంతి అవకాశాలను మెరుగుపరచేందుకు అధ్యక్షుడు జాన్సన్ పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ల మధ్య సంప్రతింపులు బుధవారం ప్రారంభమైనాయి.

ఈ చర్చలు రెండురోజులు జరుగుతాయి. కాశ్మీర్‌పై భారత్ పాకిస్తాన్‌ల మధ్య పోరాటం, నాటోస్థాన్ ప్రభుత్వానికి అమెరికా ఆర్థికసహాయం పునరుద్ధరణ, మొదలైన ముఖ్యాంశాలు వైట్‌హౌస్‌లో చర్చించబడగలవని భావించబడుతున్నది.

శ్రీ అయూబ్ పర్యటన ఫలితంగా ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడగల అంతర్జాతీయ సహాయాల బృందం ద్వారా పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం పునరుద్ధరించేందుకు జాన్సన్ ప్రభుత్వం ప్రకటన చేయగలదని భావిస్తున్నట్లు అమెరికా అధికారులద్వారా తెలుస్తున్నది.

భారత్ పాకిస్తానీల మధ్య కాశ్మీర్‌లో పోరాటం ప్రారంభమైనప్పుడు అమెరికా, పాకిస్తాన్, భారత్‌లకు సాయుధ ఆర్థిక సహాయాలను నిలిపివేసింది. అయితే ఆధునిక భావిలో అయుధ సహాయం చేస్తేందుకు జాన్సన్ విముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

పాక్‌అధ్యక్షులయూబ్‌ఖాన్,అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌ల మధ్య శుక్రవారం జరిగే అంతరంగిక చర్చల వల్ల, భారతతో అంతర్యాలు బయటు పడవచ్చునని అనుకొంటున్నారు.

భారత్, పాకిస్తాన్‌ల మధ్య గల సమస్యలను పరిష్కరించే ప్రయత్నంగా ఆ రెండు దేశాలపై తన పలుకుబడిని వినియోగించడానికి అధ్యక్షుడు జాన్సన్ కృషి చేయగలరని ఆశిస్తున్నారు.

జాన్సన్‌తో జరిపే చర్చల ఫలితాల పట్ల పాకిస్తానీయులు అంత ఆశావహంగా లేరు. అయితే ఈ చర్చలు లాభకరమైనవని, ఉభయ దేశాల మధ్య సంబంధాలు క్షీణించడం ఆపివేస్తుందని వారు అభిప్రాయ పడుతున్నారు. (యూపీ)

మరల కయ్యానికి పాక్ తెగించేసూచన

దేశీయాంగమంత్రి హెచ్చరిక

అజ్మీర్, డిసెంబర్ 14: పాకిస్తాన్ అధ్యక్షుడభావిలో తెగించి కయ్యానికి దిగే అవకాశం త్రోసివుచ్చ జాలమని దేశీయాంగ మంత్రి జి. ఎల్. నందా నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పాకిస్తాన్ ఇటీవల జరిపిన శత్రుచర్యలు సూటంగా సంభవించిన పరిణామాలను భర్తీ చేసుకునేందుకు రాజస్థాన్‌లోని ఎడారి ప్రాంతంలో ఆక్రమణలు జరుపుతోందని ఎట్టి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉండాలని శ్రీ నందా హెచ్చరించారు.

శ్రీ నందా విద్య ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగించారు. అజ్మీర్ పురుల తరఫున రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా, దేశరక్షణనిధికిగాను, శ్రీ నందాకు 27 లక్షల రూపాయలు సమర్పించారు.

—:o:—

సిటీబస్సు క్రిందపడి మిర్తిపాడు కరణం దుర్మరణం

రాజమండ్రిలో దుస్సంఘటన

రాజమండ్రి, డిసెంబరు 14: నేటి మధ్యాహ్నం సుమారు 2 గంటల 50 నిముషాలకు ఒకటో నెంబర్ లూటబ్బు క్రింద ప్రయాణిస్తున్నపడిన బాటసారి వెంటనే మరణించాడు. మృతుడు మిర్తిపాడుగ్రామ కరణమని తెలుస్తోంది. బస్సు అర్యాపురం—చుక్కా అప్పన్నపాలెర్ మధ్యగా పోతున్నది. 3 వ నెంబరు టవున్ పోలీసువారు దర్యాప్తు జరుపుతున్నారు. కరణంగారి బంధువులు అక్కడకు వచ్చారు. (స్వ. వి.)

—:o:—

సిక్కిం మహారాజా లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: సిక్కిం మహారాజు, పట్టమహిషి లండన్ మరియు పారిస్‌లలో పర్యటన నిమిత్తం, విమానంలో నేడు లండన్‌కు బయలుదేరి వెడతారు.

తూర్పుపాక్‌లోని భారతీయ నిర్బంధితుల అప్పగింత

మూడువేల మందిని త్రిప్పి పంపే ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 14: తూర్పు పాకిస్తానిలో నిర్బంధింపబడిన మూడువేలమంది భారత జాతీయులు పశ్చిమ బెంగాల్‌కు డిసెంబర్ 18, 20, 25 తేదీలలో తిరిగివచ్చి చేస్తారు.

వారు జట్లుజట్లుగా పంపివేయబడతారు. రోజుకి వెయ్యిమందిదాకా యీవిధంగా పంపివేయబడతారు. వీరిని తూర్పు పాకిస్తాన్ పరిహద్దుల్లోగల బెస్సాప్రాంతంలోని, బెనాపోల్, పెట్రాపోల్ చౌకీలవద్ద అప్పగించడం జరుగుతుంది. ఆ మూడులోజులూ ప్రతిరోజు 6 గంటలకు వచ్చిచేరుతూంటారు. అదేవిధంగా యిదే మూడు తారీఖులలోను, పాకిస్తానీలు కూడా తూర్పుపాక్‌కు అప్పగింపబడతారు.

—:o:—

4 గురు పాక్ సైనికుల వధ

శత్రువు కాల్పులు చేసిన సంఘర్షణ ఫలితం

న్యూఢిల్లీ, డిసెంబరు 13: లాహోర్ రంగంలోని బుర్కీప్రాంతంలో డిసెంబర్ 11, 12 తేదీలలో పాకిస్తాన్ సేనలో జరిగిన కాల్పుల సంఘర్షణ ఫలితంగా 4 గురు శత్రువులు హతులైనారు.

6 భారత సైన్యస్థానరాలపై పాక్ సేన అప్రకటితంగా కాల్పులు చేశారు. మరుసేట ఎదురు కాల్పులు చేశారు.

డిసెంబరు 10, 11 లో రాజస్థాన్ రంగంలోని ఘూఘారు మియుజారో ప్రాంతాలలోపాక్ సైన్యాలతో మరలసేటకు సంఘర్షణ జరిగింది.

ఉథాంట్ తో అయూబ్ చర్చలు

హవుత(న్యూయార్క్), డిసెంబర్ 13: పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడిక్కడ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో కాశ్మీర్ సమస్యను రాజకీయ సమస్యలపై చర్చలు జరిపారు.

ఈ చర్చలు ఉథాంట్ కార్యాలయంలో సమితి భవనం 38వ అంతస్తులో జరిగాయి. వారిరువురు గొప్పవ్యాపకపడ్డు 5 నాట్కలాలు భారత్ పాకిస్తాన్ ఉపఖండంలోనున్న విషయంపై చర్చించగలరని భావించబడుతున్నది.

తాష్కెంట్ సభకు ప్రధానితో చవాన్

న్యూఢిల్లీ, డిసెంబరు 13: ప్రధాని శ్రీ శాస్త్రితో కూడా తాష్కెంట్‌కు రక్షణ మంత్రి శ్రీ చవాన్ వెళ్లగలరని అధికారికంగా తెలియవచ్చింది.

అయూబ్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

వ్యయం చేస్తున్నాయి.

"భారత దేశం తన ఒప్పందాలను గౌరవించాలి. పాకిస్తాన్ కూడా ఆ ఒప్పందాలను గౌరవించగలదు. కాశ్మీర్‌లోని ప్రజలందరూ స్వయంనిర్ణయాధికారం హక్కును వినియోగించుకోవాలి. ఆ తర్వాత భారత్—పాకిస్తాన్‌లు రెండూ 'నిర్యుద్ధ ఒప్పందాన్ని' కుదుర్చుకోవాలి. వ్యాయం జరిగేటట్లు చూసేబాధ్యత సమితికి, ప్రధానంగా అగ్రరాజ్యాలకు వున్నది."

ప్రపంచంలోని అన్ని దేశాలకు సమితిలో సమాన ప్రాతినిధ్యం వుండాలన్న దృక్పథాన్ని అనుసరించుకోవాలని అయూబ్ పిలుపునిచ్చారు.

ఆర్థిక రంగంలో పంపన్న దేశాల సంఘం ఆవశ్యకతను గురించి అయూబ్ మాట్లాడుతూ ఆ సంఘం ఏర్పడటంతో అందోళనకు పూనుకవుతోందని పేర్కొనగా సమావేశం ఆశ్చర్యం వెలిబుచ్చింది. చైనా పత్రికలు లాప్కెంట్ సమావేశాన్ని గూర్చి చాలా అలక్ష్యంగా తెలియజేస్తూ, "ఆ సమావేశం జరగటం సోవియట్‌కు ఇష్టం లేదన్న భావాన్ని" వ్యక్తం చేశాయనిమాడా పేర్కొన్నవి.

—:o:—

అహ్మదాబాద్, డిసెంబర్ 14: దేశీయాంగ మంత్రి శ్రీ నందాగారితో సంధ్యా, గుజరాతీలో వాల్గ రోజుల పర్యటన నిమిత్తం రేపు నిలబడడం సాంప్రదాయ లంత్తం, వేడిచుటకు వచ్చారు.

భారతప్రతినిధికి ఉథాంట్ చే అపురూపాదర

న్యూయార్క్, డిసెంబర్ 14: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ గౌరవార్థం సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విందు ఇచ్చిన విందుకు అధికార పూర్వకంగా చేసిన విందుకు ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథులుగా, భారతీయుడు అయిన శ్రీ సి. పి. రామస్వామిని ఆహ్వానించలేదు.

ప్రధాన కార్యదర్శి చేసిన విందుకు శ్రీ పి. సి. రామస్వామి ఆహ్వానించబడ్డారు. కాని అయూబ్‌ఖాన్‌కు చేసిన విందులో అయనను పిలుపకపోవడం, వ్యక్తిగతంగా కొన్ని వ్యాఖ్యలకు దారితీసింది. సమితిలోని ముఖ్యవిభాగాలలో భారతీయుల నియామకానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ప్రతినిధులు, పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో చేస్తున్న ప్రచారం దృష్ట్యా శ్రీ రామస్వామికు జరిగిన అపురూపాదర అనేక అర్థాలకు దారితీయవలసిస్తోంది.

ఉథాంట్ విందుకు సమితి పంపిణీలో తక్కిందివారు మాత్రమే ఆహ్వానించబడ్డారు. అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పర్యటనలో పాల్గొంటున్న ఏడుగురు పాకిస్తానీయులు, సమితి ప్రతినిధి సభ అధ్యక్షుడు, బ్రిటన్, రష్యా, అమెరికా, ఫ్రాన్స్‌ల రాయబారులు, ఫాట్ ఉన్నత స్థాయిలోదారులు.

శ్రీ రామస్వామిని ఈ జాబితాలో చేర్చకపోడానికి గల కారణం వెంటనే తెలియలేదు. కామింగ్‌సూంగ్ చైనా రాయబారి, భద్రతా మండలి ప్రస్తుతపు అధ్యక్షుడు అయిన తీనిని కూడా ఆహ్వానించలేదు.

అయూబ్ పసంగం మలేసియా ప్రతినిధుల బహిష్కరణ

ఆఫ్రో—ఆసియన్ బృందం ప్రత్యేక సమావేశంలో పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేసిన ప్రసంగాన్ని మలేసియా ప్రతినిధివర్గం నిన్న బహిష్కరించింది.

అమెరికన్ విమానం కూల్చివేత

దక్షిణవియత్నాంలో గెరిల్లాచర్య

సాగాంగ్, (దక్షిణ వియత్నాం) డిసెంబర్ 14: నేడు దక్షిణ వియత్నాం పెట్టప్రాంతంలో కూలిపోయిన బి—57 అమెరికన్ కాన్‌బెర్రా జెట్ బాంబరు విమానాన్ని వీట్‌కాంగ్ గెరిల్లాలు కూల్చివేసినట్లుగా భావిస్తున్నట్లు, అమెరికా ప్రతినిధి ఒకరు చెప్పారు.

సాంబోడియా సరిహద్దుకు దూరపు 6 మైళ్ల దూరంలో ఉన్న వీట్‌కాంగ్ గెరిల్లాలపై దాడి చేసేందుకు ఈ విమానం వెళ్లినట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

విమాన సిబ్బందిలో ఒకరిని రక్షించారు. మరొకని జాడ తెలియలేదు.

వీరవాసరం సహకార సంఘ సమావేశం వాయిదా

విజయవాడ, డిసెంబరు 14: ఈనెల 17 వ తేదీన జరగవలసివున్న వీరవాసరంలోని సత్యనారాయణ మూర్తి విశాల సహకార పరపతి సంఘం సమావేశం వాయిదాపడిందని సంఘం అధ్యక్షుడు శ్రీ పద్దాల శ్రీరంగనాయకులు తెలియజేస్తున్నారు.

తాష్కెంట్ సమావేశానికి చైనా తెస్తున్న ముప్పు

భారత చైనా సరిహద్దులో పెకింగ్ సేనల సంచలనంపై యుగోస్లావియా పత్రిక వ్యాఖ్య

బెల్‌గ్రేడ్, డిసెంబర్ 14: భారత—చైనా సరిహద్దులోని లూప్పు రంగంలో చైనా సైనిక బలాల సంచలనాన్ని గూర్చి ఇటీవల వార్తలు అందాయనీ, ఈ సైనిక సంచలనం భారత ఉపఖండంలో ఉద్రిక్త పూరిత వాతావరణాన్ని తీవ్రతరం చేస్తున్నదనీ, అంతేకాక తాష్కెంట్ సమావేశం ఫలప్రదం కావడం అవకాశాలకు ఇది ప్రత్యేకంగా ముప్పుతెచ్చి పెడుతోందనీ, యుగోస్లావియా అధికార దినపత్రిక బోర్బా నేడు సంపాదకీయంలో పేర్కొన్నది.

భారత—పాక్ సంబంధాలను కుదుట పరిచేందుకు తాష్కెంట్ సమావేశం ఒక ముఖ్యమైన మెట్టు కావచ్చునని పరిశీలకులు "మెచ్చుకున్నారు" కనిపిస్తున్నారనీ ఆ పత్రిక తెలియ జేసింది.

అయితే ఈ సందర్భంలో వీరాశ ఏర్పడానికి కూడా అవకాశం కలదని బోర్బా హెచ్చరిక చేసింది.

సమావేశం జరగనియాలా వద్దకే పరిచయించి ఉభయ పక్షాల వారు ప్రదర్శించిన సద్భావాలు పైఖరిని మదింపు చేస్తూ, ఇరుపక్షాల నాయకులు తమ ప్రసంగాలలో "సమదృష్టితగ్గ నిగ్రహం" మాత్రమే బోర్బా పేర్కొన్నది. సమావేశం ఏర్పాటుకున్నట్లయితే వివాదాస్పద విషయంలో తగ్రాపాటు, జాగులేక పోవటం వల్ల ఆశావాదానికి అవకాశం ఏర్పడుతోందని వివరించారు.

అయితే ఉభయ దేశాల మధ్య పరిహద్దులో సాయుధసంఘర్షణలుపుట్టి కొనసాగుతూండటం దృష్ట్యా, తాష్కెంట్ సమావేశంఫలితం విషయానికి అందోళన కలుగుతోందని కూడా ఆ పత్రిక తెలియ జేసింది.

ఈ సాయుధ సంఘర్షణలు భారత—పాక్ సరిహద్దులకు మాత్రమే పరిమితం కాగా, చైనా సైనికుల ప్రవేశం కూడా ఏర్పడటంతో అందోళనకు హేతువవుతోందని బోర్బా వివరించింది. చైనా పత్రికలు లాప్కెంట్ సమావేశాన్ని గూర్చి చాలా అలక్ష్యంగా తెలియజేస్తూ, "ఆ సమావేశం జరగటం సోవియట్‌కు ఇష్టం లేదన్న భావాన్ని" వ్యక్తం చేశాయనిమాడా బోర్బా పేర్కొన్నది.

—:o:—

61 మంది భారత జాతీయులు అప్పగింతకు పాక్ సంసిద్ధత

ఫిరోజ్‌పూర్, డిసెంబరు 13: పశ్చిమ్ పాకిస్తాన్‌లోని లాహోర్ రంగంలోని కాదలెరియుకుండా పోయినవారిలో 61 మంది భారతజాతీయులను పాక్ ప్రభుత్వం త్రిప్పివంపుతున్నట్లు పంజాబ్ ముఖ్యమంత్రి వెల్లడి చేశారు.

కలాసినుంచి వీరిని బొంబాయికి పంపిస్తారు. ఇంకా 60 మందిజాడ తెలియవలసి వున్నది.

బొంబాయిలో వీరికి ఆగుసర్దుబాట్లు చేయమని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు వీరికి ఆహారమును దుస్తులు లభించి ఫిరోజ్‌పూర్ భిన్న అధికారి ఒకరిద్వారా పంపుతున్నామని శ్రీ రామ్‌కిషన్ చెప్పారు.

వీరికి ఒక ప్రత్యేక రైల్వేలోగిని ఏర్పాటు చేయడానికి రైల్వే అంగీకరించింది.

లక్నో విశ్వవిద్యాలయం మూసివేత

విద్యార్థుల సమ్మె ఫలితం

లక్నో, డిసెంబర్ 13: విద్యార్థుల సమ్మె, వైస్ ఛాన్సలర్ స్థానం ఎగువ అల్లరి ప్రదర్శనలను పురస్కరించుకుని లక్నో విశ్వవిద్యాలయాన్ని కాలపరిమితి లేకుండా మూసి వేశారు. దాన్కు మెడికల్ కాలేజ మాత్రం మినహాయించారు.

విద్యార్థులు కోర్టులలో హిందీని పాఠ్య భాషగా తెయాలనే కోర్కె ముఖ్యమైనది "ఆనర్స్" "లా" విషయాలకుకూడా హిందీనే పాఠ్య భాషగా చేయాలని వారు పట్టుపడుతున్నారు. 7 గురు విద్యార్థులు నిరాహార ప్రదర్శనకూడా పూనుకున్నారు.

సోమర్సెట్ మామ్

నీస్(ఫ్రాన్స్), డిసెంబర్ 13: అస్వస్థతతో అనుమతితో పడివున్న 91 సం.ల నవ్యాత ప్రసిద్ధ నవలారచయిత శ్రీ సామర్సెట్ మామ్ యిక తుదిఘడియల్లో వున్నట్లే వని ఆయన డాక్టర్ చెప్పారు. మృత్యువు అయినను జనుమిమిషాల్లోనైనా కబళించవచ్చును లేదా 5 రోజులైనా పట్టవచ్చునని 36 సం.లుగా ఆయన కార్యదర్శిగా వుంటూ వచ్చిన శ్రీ ఆలన్‌సియార్లేనేడు ప్రకటించారు.

విద్యావిషయములు

హోమియోపతి పద్ధతి ద్వారా చదివి, M.D.H. Diploma పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కూడ ఏర్పాటుచేయబడినది. వివరములకు వ్రాయండి: Hind Homeopathic College, (A. P. M.) Sonepat. (P. B.)

ఏజెంట్లు కావలెను

క్రిస్మస్ మరియు ఇతర అలంకరణ సామగ్రులను & పాప్ టేప్ కలుపులను తమ ఏరియా కాలములో విక్రయించగల్గిన వారికు రు175నుండి రు 300తీసము & కమీషనుపైన ఏజెంట్లు కావలెను. గడ్డ మార్కెటింగు శాంపిల్ సెట్‌కు వ్రాయండి. ఉచితంగా పంపబడును.
Post Box No. 1477, Delhi-6.

మీ కీబులు చెందిన!
మీకు కలుగు నంష్టపరిచేవ్యక్తులు తంతెనిస్తారు. కాని, తీగెలుచెడిపోయినా, ఆ ప్రదేశాన్నిబట్టి మెరిగ్రావ్ పొడక్కం అవిలే లేకపోయినా ఎలా తెలియజేస్తారు? మీ కలుగును అనతికాలకు ప్రసారం చేసేందుకు భారత్ ఎలక్ట్రానిక్స్ తంతి, తపాల శాఖకు పిడియం, పైలర్ ట్రాన్స్‌మిట్టర్లను, ఆక్యూరేటర్ రిసీవర్లను, పైలట్ ఆల్టర్‌మెంట్లను సప్లయి చేస్తున్నది. అదేవిధంగా మెరిగ్రావ్ బల్బులు తంతి అందజేసేందుకు వెలుతున్నాయి. మీ కలుగు చేరింది!
జాతి అవసరాలను తీర్చటానికి సమాయత్త పరచబడింది.
BEL భారత్ ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్,
తయారుదారులు: బెంగుళూరు, తెలంగాణా.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
లఘు పారిశ్రామికులారా! — మా సహాయముతో మీ పుత్పత్తులను వృద్ధి చేసికొనండి.
* మీకు మీ ఉత్పత్తి పెంచుకోవాలనే అభిలాష వున్నప్పటికీ, దానికి తగిన స్థోమత లేకున్నదా? ఇది సర్వత్ర వుండే స్థితి. అయినా ఎస్తుతం మేము యిక్కడ, మీకు అవసరమైన ధన సహాయం చేసేందుకు సిద్ధంగా వున్నాము.
* మీకు మేము ధన సహాయం చేసేందు ముందుగా ఆలోచించేది....మీ ఉత్పత్తుల నాణ్యాతి, ఆ సరకులకు గల విక్రయావకాశములు, మీ సంస్థయొక్క సమర్థతి మరియు మీ యొక్క నిజాయితీ. మేము మీకు అనేక విధాల సాయపడే స్థితిలో వున్నాము.
లఘు పారిశ్రామికులకు మేము...
* ముడి సరకులు, తయారైన సరకులకు హామీపై ధనము అడ్వాన్సుగా యిస్తాము.
* హామీ వస్తువులను బ్యాంకువారి సీళ్లతో భద్రపరచుటకు వీలుగానిచోట, ఫ్యాక్టరీ పద్ధతి అడ్వాన్సులు కూడా యిస్తాము ఋణములు పుచ్చుకొన్నవారు తమ ముడి సరకులు యథేచ్ఛగా వాడుకోవచ్చు.
* సెక్యూరిటీలు వీలుకానిచో, సరాసరి ఋణపత్రములు యేర్పాటు చేస్తాము
* కర్మాగారములను అభివృద్ధి చేసికొనేందుకు, అధునాతనం చేసికొనేందుకు మీడియం-టర్మ్ ఋణములు ఇస్తాము.
* యంత్ర పరికరాలు కొనుగోలుకు వాయిదాలమీద చెల్లించేట్లు ఋణం యిస్తాము
సాలుకు వడ్డీ రేటు 8% మాత్రమే.
లఘుపరిశ్రమలకు లాభదాయకమైన గొప్పసహాయం.
No. SBH—65/5.

STERLING-INDIA-478
ఈ ఫ్లాష్ లైటు ఫ్యాక్టరీదండి. ఇదు చీ పిల్లలకు ముదు ప్రేమ్ తకై. దాని ప్రతి భాగమును అతి జాగ్రత్తగా పరీక్షించబడును నేరకరం సహాయం తోసుపోయేటట్లుగా పని చూడబడిన భాగములతో తయారైన నవనవ ఫ్లాష్‌లైటు ఎక్కువకాలముకి పనిచేస్తుంది ఇందుచేతనే మీరు జనతా ఫ్లాష్ లైటు మీద ఆధారపడవచ్చును.
జనతా ఫ్లాష్ లైటు కుండి మీరు తప్పక...
ఎక్కువ మన్నిక, నిడుపాటి కాంతి రేఖ, శ్రమ తేనిదని తనంపొందగలరు
JANTA
గీప్ తయారు
గీప్ ఫ్లాష్ లైట్ ఇండస్ట్రీస్ లి॥ 28, పాక్ రోడ్, అంబాలా-1.

గంటల సంభాంగం

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర బహుళ పంచమి బుధవారం

1965 సం. డిశంబరు 15 బుధవారం
బుధః పంచమి : ఉ. 8—4: అష్టమి: తె 5—45 ; పుబ్బ వ. 1—44; వర్జ్యం : రా 8—27 మొదలు 9—57 వరకు.

1965 సం. డిశంబరు 16 గురువారం
గురు ॥ నవమి: తె. 3—45 ; ఉత్తర వ. 12—15 ; వర్జ్యం : రా. 8—11 మొ. 9—42 వరకు.

ఆంధ్రపత్రిక

ఒడ్డిలేయని యొరవరించిన
వభువర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి పేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర బహు పంచమి
బుధవారం

సైనిక శిక్షణ

—:o:—

ఇటీవల లోక్‌సభలో శ్రీ కామత్ ప్రశ్నకు సమాధానమిస్తూ రక్షణ మంత్రి శ్రీ చవాన్ ఈ విషయం చెప్పారు. అది సైన్యంలోనికి ఆఫీసర్లను ఎన్నిక చెయ్యడానికి, సైనిక శిక్షణకు సంబంధించినది ప్రస్తుతం ఈ వ్యవహారాన్ని గురించి ఒక పథకం తయారైవున్నదని, అయితే దాన్ని గూర్చి ఇంకా చర్చలు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు.

ఇప్పుడు ఇందుకు సంబంధించిన ఆలోచన పద్ధతి ఇట్లా ఉంది. విద్యాలయాలలో పరీక్ష పాసైన పట్టభద్రులవుతున్న విద్యార్థులలో 10 వేల మంది నిచ్చి "సెలెక్ట్" చేస్తారు. వారిలో 2 వేల మందిని కమిషన్ ఉద్యోగాలకు ఎంచుకుంటారు. మామూలుగా ఇప్పుడు అనుసరించబడుతున్న పద్ధతి ప్రకారమే ఈ ఎన్నిక జరుగుతుంది. వీరికి శిక్షణ ఇప్పిస్తారు. తర్వాత శాశ్వతికంగా వారికి గ్రేడుమన్ హోదా ఇస్తారు 18 నెలలపాటు అప్పుడు వీరు సైన్యంలో ఏని చేయవలసి వుంటుంది ఆ తర్వాత వారిని పదవీవిరమణ చేస్తారు అయితే 30 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు వారు ఎప్పుడు పిలిస్తే అప్పుడు సైన్యంలో చేరడానికి సిద్ధంగావుండాలి. అంటే వీరిని రిజర్విస్టుల క్రింద పరిగణిస్తారు. ఇటువంటి వారికి మరికొన్ని విధాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

ఈ పద్ధతి పథకంపై ప్రజాభిప్రాయం ఎట్లా ఉందోనే కూడా ప్రభుత్వం తెలుసుకుంటుంది. ఇది మంచి పనికూడాను ఎందుకంటే ఇటువంటి వ్యవహారాలను ప్రజలు జాగ్రత్తగా పరిశీలించడం, పరిశీలన చెయ్యడం అవసరం అప్పుడే వారి అభిప్రాయం తెలుస్తుంది

పూర్వం ఫ్రాన్స్‌లో ఒకప్పుడు సైన్యం ప్రవేశించినానికి సైనిక శిక్షణ అవసరమని ప్రతి ప్రవేశించిపోరుడు సైనికుడే అని, దేశం రక్షణ కోసమే అతను ఉన్నాడని ఒక శాసనం చేశారు తర్వాత చాలా దేశాలు ప్రవేశించి శాసనంలో వున్న ఈ పథకాన్ని అవలంబించడం కూడా జరిగింది

అయితే దేశంలోని సర్వ ప్రజలలోను ఇట్లా సైనిక సంబంధమైన మనస్తత్వాన్ని సృష్టి చేయడం మంచిదా, కాదా అని కూడా బహు దేశాలలో చర్చలు జరిగాయి

ఒక్కొక్క దేశం ఒక్కొక్క సందర్భంలో విపరీతమైన పరిస్థితిని ఎదుర్కొనవలసిన అవసరం కలుగుతూ ఉంటుంది. ఉటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ఇటువంటి ఆలోచనలు జరగడం కూడా సహజం. కాని సర్వ కాలాలకు ఇటువంటి పథకాలను గూర్చి ఆలోచన చేయవచ్చా అన్నది పూర్వమూ, ఇప్పుడూ కూడా మేధావులైన వారిని వేధిస్తూనే ఉంది.

ఆదీగాక శ్రీ చవాన్ వివరించిన పథకంలో సెకండరీ విద్యను పూర్తి చేసుకొని విశ్వవిద్యాలయాలలో చేరుతున్న వారు విధిగా ఒక సంవత్సరం పాటు జాతీయ సేవ చేయాలి. ఇందులో 3 నెలలు వీరికి సైనిక శిక్షణ ఇస్తారు. అక్కడి 9 నెలలు వీరు రక్షణ కృషికి సంబంధించిన రకరకాల పనులలో పాల్గొనవలసి ఉంటుంది. ఇట్లా ఈ పథకం పూర్తిగా విద్యార్థి లోకానికి సంబంధించి మాత్రమే అమలు జరగగలదని విదితం అవుతున్నది. పట్టభద్రుల విషయంలో ఒక విధంగా విశ్వవిద్యాలయాలలో చదువులకు వస్తున్న కొత్త వారి విషయంలో ఇది అమలు జరుగుతుందని శ్రీ చవాన్ చెప్పినదాన్ని బట్టి తెలుస్తున్నది. అయితే ఇక్కడి ఈ విద్యార్థుల యిష్టాయిష్టాలతో సంబంధం ఉండే ఎత్తు ఈ పథకంలో ఎక్కడా కనిపించడం లేదు. పైగా ఇందులో పేర్కొన్న శిక్షణ మొదలైనవన్నీ నిర్బంధంగా అమలు జరగగల పరిస్థితి కూడా ఈ పథకంలో ఉంది.

ఇప్పటివరకు తమకు ఇష్టమైన సైన్యంలో చేరడం అన్న పద్ధతి అమలులో ఉంది. దేశం కష్ట సమయంలో ఉన్నప్పుడు విధిగా సైన్యంలో మనుష్యులను చేర్చుకోవచ్చు. అదే విధంగా ఆఫీసర్ పదవులకుకూడా తగిన వారిని "సెలెక్ట్" చేసుకోవచ్చు. కాని నిర్బంధం అనగానే, దానిని దేశంలోని యువజనంలో ఒక ప్రత్యేకమైన తిరగబడికి చెందినవారి పట్ల మాత్రం అనువర్తింపచేయాడం అనగానే, యువజనంలో యీ విషయంలో తారతమ్యం చేస్తున్నట్లు వివక్షణ ప్రదర్శిస్తున్నట్లు అర్థం ఏర్పడుతున్నది. అందువల్ల ఇక్కడి ఇటువంటి అభిప్రాయం దేశంలో కలగకుండా చూచుకోవలసి వుంటుంది.

సైన్యంలో చేరి దేశ సంరక్షణ అనే మహాకార్యంలో ప్రజలందరూ పాల్గొని పోరులుగా తమ బాధ్యతలను నిర్వహించడం అవసరమే. అయితే అప్పుడు ఈ శిక్షణానికైన కార్యక్రమం ఇప్పటికిటే విస్తృతమైన ప్రాతిపదికపై ఉండటం అవసరమని తోస్తుంది దేశంలోని యువజనంలో ఒక వర్గానికి మాత్రమే ఈ శిక్షణను పరిమితం చెయ్యడం కొంతవరకు తీవ్రమైన ధోరణి అని చెప్పవలసి ఉంటుంది. దేశంలో సైన్యంలో చేరడం విషయంలో లభించే అవకాశం కలిగించాలంటే ఇప్పటి పథకంలోలాగా శిక్షణను పరిమితం చెయ్యకుండా విస్తృత పరచడం అవసరమని కూడా తోస్తుంది పైగా బలవంతపు పద్ధతి అనగానే దానిని ఎట్లా తప్పించుకోండామా అని ఆలోచన ప్రాదుర్భావం కావటం కూడా సహజం. ఇప్పుడు అనేక విషయాలలో ఉటువంటి పరిస్థితిని చూస్తున్నాము.

ఈ సందర్భంలో ఇంకో ముఖ్య విషయాన్ని కూడా గమనించవలసిఉంది. ప్రజా స్వామ్యంలోగాని లేక తిదితర మైన రాజ్యపద్ధతిలోగాని అఖిల ప్రజానీకంలోను సైనిక మనస్తత్వాన్ని సృష్టించడం అంతమంచిది కాకపోవటంకాక ప్రమాద భూయిష్టం కూడాను కొన్ని కొన్ని దేశాలలో ఈ రకమైన మనస్తత్వంవలన కలుగుతున్న విపరీత లక్షణాలను చూస్తూనే ఉన్నాం. కాబట్టి ఈ సందర్భంలో ప్రభుత్వం ఈ విషయాన్ని గూర్చి కూడా ఆలోచించి ఏ విధంగా ఈ ఆలోచనను అమలులో పెట్టితే సైనిక మనస్తత్వం తాలూకు చెడు లక్షణాలు పెచ్చురేగక, సలక్షణాలు మాత్రమే జనంలో పాదుకొనగలవో ఆ పద్ధతిని గురించి పరిశీలించడం అవసరం. ఇప్పుడు ఈ పథకం ఇంకా పరిశీలనలోనే ఉన్నది గనుక ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి జాగ్రత్త వహించగలదని అనుకోవచ్చు

సింహావలోకనం:

సిమెంటుపై కంట్రోళ్లు తొలగింపు: కాంగ్రెస్‌పార్టీలో ఉద్విగ్న పరిస్థితి

ఆర్థిక విధానానికి సంబంధించిన వ్యవహారాల్లో ఏవైనా మార్పులుకాని నిర్ణయాలుకాని జరిగినప్పుడు అప్పుడప్పుడు పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ సభ్యులు తీవ్రమైన భావోద్రేకానికి లోనవుతూ ఉండటం అనివాయితీగా వస్తున్న విషయం అ భావోద్రేకం మామూలుగా వుండదు. తారస్థాయిని అందుకుంటుంది. వారు ఆవేశంతో పూగిపోతూ ఉంటారు. చివరకు హఠాత్తుగా ఒకనాడు వారి ఆగ్రహం కిట్టలు తెంచుకుంటుంది. అంతవరకు అంతా మామూలు విధంగా ఉన్నట్లే కనబడుతుంది దేన్ని గురించి ఎవరూ అంతపట్టించుకోవడం కూడా ఉండదు.

సమ్మల ఆగ్రహం కట్టలు తెంచుకోవటం అంటే కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో పెద్దతుఫాను చెలరేగుతుందన్నమాట. అదిఎంత ఆకస్మికంగా ముంచుకువస్తుందో అంత పాటత్తుగాను చప్పుడుపోతోంది. ఇది సాధారణంగా జరుగుతూ వస్తున్న విషయం. మామూలు తుఫాను విషయంలో అయితే తుఫాను ఎంతో భీభత్సాన్ని తెచ్చిపెట్టి వెళ్ళిపోతుంది. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ విషయంలో అలా కాదు. ప్రభుత్వం ఎంతటి కోపావేశాలను ప్రదర్శించినప్పటికీ దాని తదనంతర పరిణామాలు మచ్చుకైనా కనిపించవు.

ఇందుకు ఒక ఉదాహరణం. ఇంచుమించు రెండేళ్లక్రితం జరిగింది. అప్పుడు పార్లమెంటు కంపెనీల చట్టాన్ని సవరించే బిల్లును పరిశీలిస్తున్నది. ఆ బిల్లులో ఒక క్లాజు ఉన్నది. ప్రయివేటు కంపెనీలకు ప్రభుత్వం యిచ్చిన ఋణాలను తన ఇష్టానుసారం వాటాదారులకు పార్వర్తనానికి ప్రభుత్వానికి అధికారం యిచ్చే క్లాజు ఇది. కొంతమంది కాంగ్రెసు ఎం. పి. ల ఆదేశంతో పరిశీలకసంఘం ఆ క్లాజులో కొన్ని మార్పులు చేసింది. వాటిని తర్వాత కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం ఖాయపరిచింది. ఈ వ్యవహారంపై కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో పెద్ద పెట్టున సంకుల సమరం జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కాంగ్రెసు ఎం. పీలు ఇంత ఇదిగా ఎన్నడూ పోట్లాడుకోలేదు. అనాడు పార్టీలోని వాతావరణం బహు ఉద్రిక్తంగా ఉన్నది. చావో, బ్రతుకో తేల్చుకునే టటువంటి హోరా హోరి పోరాటంలో పార్టీ సభ్యులు మునిగిపోయినట్టు కనబడింది. అప్పటి రాజకీయ వ్యవహార భాష్యకారుల్లో ఒకరి మాటల్లో చెప్పుకోవాలంటే, ప్రమాదానికి ప్రళయం దగ్గరకు వచ్చినట్టు కనబడింది. తుదకు ఆ వ్యవహారాన్ని శ్రీ నెహ్రూ నిర్ణయానికి వదిలిపెట్టారు. అలా జరుగుతుందని ముందుగా అనుకున్న విషయమే. శ్రీ నెహ్రూ ఆ క్లాజును తిరిగి మొదటి స్వరూపానికి తెచ్చారు. దానితో దేశాన్ని పాలిస్తున్న పార్టీలో జీవితం మామూలు గాడిలో పడింది.

అప్పటినుండి ఈ క్లాజు నిర్జీవంగా అలాపడి ఉన్నది. ఇకమీదట కూడా అది అలా నిర్జీవంగానే ఉంటుందని నిర్భయంగా చెప్పుకోవచ్చును. ఇప్పుడు దీన్ని ఇలా ఉంచినా మార్పులు చేసివున్నా ఒక్కటే. ఈ రెండింటికీ తేడా ఏంలేదు. ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకున్నట్టు కనబడదు. ఆ క్లాజులో మార్పులను అప్పుడు సమర్థించినవారుకాని, వ్యతిరేకించినవారుగాని దాన్ని గురించి మళ్లీ పట్టించుకుంటే ఒట్టు.

కొత్త ఏడాది ప్రారంభంనుండి సిమెంటుపై కంట్రోళ్లను తొలగించటానికి ప్రభుత్వం నిర్ణయం చేసుకున్నది. ఈ నిర్ణయంపై ఇటువంటి గొడవ ఏదో జరుగుతున్నట్టు కనిపిస్తున్నది. అప్పుడు కంపెనీల చట్టం సవరణబిల్లు క్లాజుపై జేజాన్ని పాటిస్తున్న పార్టీలో పెద్దపెట్టున దుమారం రేగింది. ఇప్పుడీ విషయం పార్టీలో అంతటి ఉద్రేకాన్ని కలిగించనిమాట నిజమే. సిమెంటుపై కంట్రోలును తొలగించే నిర్ణయంపై ఆగ్రహపరిత్తులైన కాంగ్రెసు ఎం. పీ. లు కొందరు అలజడి లేపదీయటానికి సిద్ధంగా ఉన్నారు. వారి విధంగా బెదిరిస్తూనే ఉన్నారు.

* * *

ఇందులో రెండు విషయాలను మాటిగా గ్రహించవచ్చును. సిమెంటుపై కంట్రోలు తొలగింపు నిర్ణయం కాంగ్రెసు పార్టీలోని కొన్ని వర్గాలవారికి అశాంతిని కల్గిస్తున్నది. ఈ నిర్ణయంలోని ప్రయోజనాలన్నా ప్రభుత్వంయొక్క ఉద్దేశాలను గురించి వీరికి అపనమ్మకమైన సందేహాలుకొన్ని పట్టు కున్నాయి. ఈ అశాంతికి ఇదే కారణం. ప్రభుత్వ బుజాలను వాటాదారుగా మార్చటానికి సంబంధించిన క్లాజును సవరించాలని అనుకున్నప్పటినాటి పరిస్థితి సంధర్భంలో కూడా సామ్యవాదానికి, ప్రజాతంత్ర రచనకు సంబంధించిన కాంగ్రెసు సిద్ధాంతం గాలిలో కలిసిపోతున్నదనే వ్యాకులభావం వీరిలో వ్యాపించి ఉన్నది. సిమెంటు పరిశ్రమను నడిపించే పెద్ద వ్యాపారస్తులకు ధరలను పెంచేందుకు పరిశ్రమను విస్తరించవచ్చేందుకు అవకాశాలను యిస్తున్నారని వీరు అరోపిస్తున్నారు. ఈ అనుమానాలతో సతమతమవుతున్న కాంగ్రెసు వాదులకు సానుభూతి, ఆండదండలు ఇత్తడి కాంగ్రెసు పార్టీ కార్యవర్గంతోకాని ఇంకొకరితోకాని సంప్రతింపులు జరపటానికి ప్రభుత్వం ఎట్టి ప్రయత్నమూ చేయలేదు.

ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెసు పార్టీ సభ్యులు కొందరు ఆక్షేపణ తెలియ లేశారు. అయినప్పటికీ ప్రభుత్వం ఈ వ్యవహారంపై చర్చను విపరీతంగా పొగిడ్డ లేదు. పరిశ్రమమంత్రి శ్రీ టి. యన్. సింగ్‌మన లోపాయికారీగా కలుసుకోవాలని ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శించిన వారికి సంతో యిస్తాడం జరిగింది. ఈ ఆంతరంగిక సమావేశం వారికి ఎటువంటి సంతృప్తిని కల్గించినదో శ్రీ సింగ్‌కే కంట్రోలు తొలగింపు అంటగా ఏర్పడకపోటం అందుకు కారణం కావచ్చును. ఆయన ఎంతో అయిష్టంగా ప్రభుత్వ నిర్ణయానికి ఆమోదం తెల్పినట్టు తెలుస్తున్నది.

* * *

సిమెంటుపై కంట్రోలును రద్దుచేసే నిర్ణయం విషయంలో ఎవరికి ఎంతగా లబ్ధి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని మార్చుకోవటం అన్నది సంభవించకపోవచ్చును. కాని ఈ చివరిటపలోనైనా కాంగ్రెసు పార్టీలో కూలంకషంగా, స్పష్టంగా, నిర్మొగమాటంగా సంతవాలు జరగటంవల్ల ఎంతో ఉపయోగం ఉంటుంది. ఈ మంతనాలవల్ల అన్ని సందేహాలు తొలగిపోతాయి.

సిమెంటు ధరలను పెంచటం తప్పదు అనే వాదాన్ని అంగీకరించేవారికో కూడా సిమెంటు పంపిణీపై కంట్రోలును తొలగించటానికి నిర్ణయించుకోకుండా ఉండవలసిందని భావిస్తున్నవాళ్ళు కొందరు ఉన్నారు. సిమెంటు పంపిణీపై కంట్రోలును పూర్తిగా ఎత్తివేస్తే సినిమాలు, హోటళ్లు నిర్మాణంవంటి అంత అవసరంలేని పనులకు సిమెంటును మళ్లించటం జరుగుతుందని వీరి అభిప్రాయం. ప్రభుత్వం ఈ అభ్యంతరాన్ని తొలగించవలసి ఉన్నది.

సిమెంటుసంద్ర పుష్కలం అంటే, హఠాత్తుగా లభించేదంతా చేసేంది, ఇక ప్రభుత్వ రంగంలో సిమెంటు ఫ్యాక్టరీల స్థాపన పంగతి అంటే, వాటిని ఆ ప్రభుత్వరంగంలో నెలకొల్పడం తప్పం అయిన విషయం కాదని ప్రణాళికాసంఘంవారికి అర్థిక కార్యదర్శులకు నమ్మకం కుదిరినంతగా ఇతరులకు కుదరడంలేదు. మంత్రివర్గంలో ఇటువంటి సందేహాలు వచ్చినప్పుడు ప్రణాళికాసంఘం ప్రభుత్వరంగంలో సిమెంటును ఉత్పత్తిచేసే ఉత్తమమార్గం సిమెంటు పరిశ్రమను జాతీయం చెయటమేనని జవాబిచ్చింది. మంత్రివర్గం ఈ సూచనను త్రోసిపుచ్చింది. కాంగ్రెసుపార్టీ ఈ సూచనకు యిష్టపడుతుందేమో అడిగి తెలుసుకోవచ్చును.

అన్నిటికన్నా ముఖ్యమైన విషయం ఒకటి ఉన్నది. ప్రభుత్వం, కాంగ్రెసుపార్టీ గత అనుభవాలనుండి గుణపాఠాన్ని నేర్చుకుని ప్రజలకు అందరకు అసక్తిగల ప్రధానమైన విషయాలపై మంతనాలు జరపటానికి నుంచి పద్ధతులను కార్యక్రమాలను రూపొందించటం అవసరం.

ప్రభుత్వం ఈపాటాన్ని నేర్చుకుంటుందో, లేదో ఇప్పుడప్పుడే చెప్పలేం. కాని ఈతరోగా జరుగుతున్నదానినిబట్టి ఒక విషయాన్ని చెప్పుకోగలం. అది ఏమిటంటే సిమెంటు విషయంలో గడించిన అనుభవం ఎరువుల ధరలు, ఎరువుల విక్రయంపై నిర్ణయం జరగకుండా అడ్డుకుంటున్నది.

('స్టేట్స్‌మన్' సౌజన్యంతో)

రాష్ట్రంలో ఉర్దూ భాష ప్రతిపత్తి

అంజుమాని తారిక్ ఉర్దూ సభ తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 12: అంజుమానితారిక్ ఉర్దూ, శాఖ అన్నిటి అధ్యక్ష కార్యదర్శుల ప్రత్యేక సమావేశం నేడిక్కడ ఉర్దూ హాలులో జరిగింది. సమావేశానికి, రాష్ట్రహోంమంత్రి, అంజుమన్ అధ్యక్షులు అయిన శ్రీ మీర్‌అహమ్మద్‌అలీఖాన్ అధ్యక్షత వహించారు. సమావేశంలో, ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, తెలుగును అధికారభాషగా చేయటానికి బిల్లును ప్రవేశపెడుతున్నందుకు హర్షం ప్రకటిస్తూ తీర్మానం ఆమోదించారు.

ప్రత్యేకమైన అవసరాలకు ప్రత్యేకమైన ప్రాంతాలలోను ఉర్దూ ఉపయోగమునకు బిల్లులో పొడకాశం కలుగనేయాలని కూడా తీర్మానంలో పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరి చాలా సమంజసంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ శాఖలు జారీచేసే అనేక ఉత్తరువులు, ఉర్దూను ఉపయోగంలోనికి తీసుకురావడానికి అవరోధాలు కల్పిస్తూవుంటంచేత, ఉర్దూ ఉపయోగం గురించి చట్టబద్ధమైన లక్షణాలు ఏర్పాటు చేయటం ప్రస్తుతం మరీ అవసరం అని, తీర్మానం ప్రకటించింది. భవిష్యత్తులో ఉర్దూ ప్రతిపత్తిని చట్టబద్ధం చేయాలని తీర్మానంలో పుష్పం చేశారు. రాష్ట్రంలో ఉర్దూ విద్యగురించి, మరో తీర్మానంలో సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఉర్దూలో బోధనాతరగతులను ప్రారంభించటానికి విరాళాలు యివ్వాలనిగాని, ఉచితంగా పనికి ఏర్పాట్లుచేయాలనిగాని నిర్బంధం చేయరాదని, ఉర్దూ బోధన తరగతులు ఏర్పాటుతోపాటు ఉర్దూ ఉపాధ్యాయులను అవసరం లేకుండా నియమించాలని ఉర్దూ పాఠ్యపుస్తకాల ముద్రణ, ప్రచురణలను జాతీయీకరణ పథకం క్రిందగాని, వేరే విధంగా గాని జరిపించాలని, యీ తీర్మానంలో ముఖ్యంగా కోరారు.

సమావేశానికి 100 మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు. కార్యదర్శి శ్రీ హబీబుర్ రహమాన్, స్వాగతంచెప్పారు. ఉర్దూ అభివృద్ధికి అంజుమాన్ కృషిని సమీక్షించారు.

పెకింగ్, డిసెంబర్ 13: అక్టోబర్ నుంచి జరుగుతున్న చైనా వ్యతిరేక హింసాకాండను గురి అయిన వారికి నష్ట పరిహారాన్ని చెల్లించవలసిందిగా ఇండోనేసియా ప్రభుత్వాన్ని కోరుతూ చైనా ఒక లేఖను పంపింది.

శ్రీ ఇంద్ర మల్ హోత్రా

లేఖలు

విజయవాడలో కృష్ణానదికి స్నానాలరేవు అవశ్యకత

ఆర్యా,

విజయవాడ పట్టణం కృష్ణానది తీరమందు ఉన్నప్పటికి, పుణ్యనదిలో విజయవాడ పౌరులు స్నానము చెయుటకు ఇంతవరకు ప్రభుత్వం వారు తగు చర్యలు తీసుకొని ప్రజలకు, సౌకర్యముగా ఉండునటుల స్నానాల రేవు నిర్మాణం చేయుకపోవటం చాలా గర్హనీయం. పట్టణ పురోభివృద్ధి కోరువారు అన్ని విషయములుగన్న ముందుగా పుణ్యనది అయిన కృష్ణానది యొడ్డున స్నానముల రేవు యాత్రికులు వగైరా సౌకర్యార్థము ఈ నిర్మాణము ఎంతతయినా ముఖ్యము. గనుక ప్రభుత్వవారు ఈ క్రింద ఉదహరించిన విషయములను వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకుని ప్రజలను బాధనుండి విముక్తులు చేయుదురని ఆశిస్తున్నాను.

ప్రస్తుతం కృష్ణానదిలో నీరులేదు. బ్యారేజీకి అవతి ఒడ్డునమాత్రం నీరు వున్నది. నిత్యం కనీసం 2, 3 వందల మంది పట్టణ పౌరులుగాని, యాత్రికులుగాని ఉదయం 5 గం. నుండి 8. గం. వరకు స్నానముచేయుటకు వచ్చెదరు. ఈ నీరు ఉన్నచోట పి.డబ్ల్యు. డి. వారి పార్కు నిర్మాణం అయి ఉన్నది. ఆ కారణంచే ప్రజలు ఈ పార్కుగుండాపోయి స్నానముచేయవలసి ఉన్నది. ఆ పార్కు వద్ద కాపలాయున్నవారు వాళ్ల ఆఫీసర్లఅనుమతి లేదని ప్రజలను నిరాకరించుటనే ప్రజలు చాలా కష్టములకు లోనగుచున్నారు. ప్రస్తుతం వేరే రేవు లేకపోవుటచే ఈ పి.డబ్ల్యు.డి. వారి పార్కు (పక) నవున్న రేవు ఉపయోగించుకొనక తప్పదు. ఈ సౌకర్యంకూడా లేకపోతే యాత్రీకులుగాని, విజయవాడ పౌరులుగాని, స్నానంచేయుటకు రేవే లేదు.

గాన ప్రభుత్వంవారు కృష్ణానది ఒడ్డున పరి అయిన రేవు నిర్మాణం అయ్యేవరకు, (ప్రజలుఈ పి. డబ్ల్యు. డి. వారి పార్కు) గుండా పోయుదానిప్రక్కనే ఉన్న రేవులో స్నానము చేయుటకు అనుమతి వెంటనే యివ్వగోరు చేయుచవలసినది.

(విజయవాడ) కుప్పా రామాజు

* * *

కుమారారామక్షేత్రం

ఆర్యా,

పామర్రుకోట స్టేషనుకు ఎదురుగా, సుమారు 1 కి.మీ. దూరములో కుమారారామం పుణ్యక్షేత్రం ఉంది. ప్రశాంత వాతావరణంలో అధ్యాత్మికానందాలను విరజిమ్మే ఆ ఆలయాన్ని, దర్శించి విడిచి రాబుద్ధి పుట్టదనడం అత్యుక్తి కాదు. కొబ్బరి తోటల మెంకనున్న ఆ ఆలయం అచటవున్నదనే విషయంకూడా చాలా మందికి తెలియదు. పౌరాణిక ప్రశస్తి, శిల్ప సౌందర్యము వాతావరణ శోభ— మొదలైనవి పరికించగా ప్రభుత్వమువారు దీనికి తగిన, ప్రచారము కలుగజేయలేదేమో అనిపిస్తుంది! ద్రాక్షారామ భీమేశ్వరాలయానికి అన్నిటా సమానంగా నిర్మింపబడిన ఈ ఆలయం ఎంత చూచినా తనివితీరదు. పొడవైన ఏకశిలా ధ్వజస్తంభం, ఉయ్యాల మంటపము, అష్టరూపశిల్పాలు, శాసనములుకల ఈ ఆలయాన్ని ప్రజల దృష్టికి తీసుకునిరావడం, ఆలయ ధర్మకర్తలకు, ప్రభుత్వ దేవాదాయశాఖ వారికి కనీస ధర్మమై ఉంది. కనుమరుగవున్న కుమారారామాన్ని, ప్రజల కన్నులముందుకు కొనిరావడం, భక్తులకు సేవచేయుటమే అవుతుంది.

(విజయవాడ) వై.వి. రాజ్యలక్ష్మి

* * *

స్వంతకారు అదెకార్లు : తిరుపతి దేవస్థానం

ఆర్యా,

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనార్థమై ప్రతినిత్యం అనేకవేలమంది భారతదేశంలోని అన్నిప్రాంతాలనుంచి వస్తూ ఉంటారు. ఈవిధంగావచ్చేయాత్రికుల్లోకొందరు స్వంతకార్లలోను, మరికొందరు అద్దెకారు(చిట్టి) లలోను వస్తుంటారు. స్వంతకారులలో వచ్చేవారికి తిరుమల ఘాట్‌రోడ్డుపై ప్రయాణం చేసేందుకు ఒక రూపాయి రుసుం తీసుకుని, ఆయా ప్రయాణికుల అర్హతలకు తగిన గడువును ఇచ్చి ప్రయాణికులకు సౌకర్యం కల్గించుటకూ, అద్దెకారు (చిట్ట) లలో వచ్చే యాత్రికులకు ఈ అర్హతలను లేకుండా నిషేధించటంవలన, అద్దె కారులో వచ్చే యాత్రికులు పలు యిబ్బందులకు గురికాబడుతున్నారు.

అందుచేత ఈ దేవస్థానం పాలకవర్గం ఈ విషయం ఆలోచించి అద్దెకారులవారిని కూడా ఘాట్‌పై ప్రయాణం చేయుటకు అనుమతించి, అవసరమనుకుంటే అందుకు తగు యిష్టానుసారం న్యాయమైన రుసుమును నిర్ణయించి యాత్రికుల (అద్దెకారులలో వచ్చేవారికి) ప్రయాణ, వసతి సౌకర్యాలు కల్గించటం ఎంతైనా అవసరం

ఈ విషయములో ప్రభుత్వం కూడా ఈ ఆలయ పాలకవర్గంవారికి తగిన సలహా యివ్వటం సముచితంగా ఉంటుంది.

(బందరు) —పిడుగు రామలింగయ్య

* * *

బలుపా - వాపా ?

ఆర్యా,

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వముపై ఆంధ్రపత్రికలో వేసిన "బలుపు, వాపు" అను వ్యంగ్యచిత్రము బహుచక్కగా ఉన్నదియా విషయములో బలుపుకంటే వాపుకే ప్రాధాన్యత యివ్వవలసియున్నది. ముప్పైఒక్కటి లేని సంఖ్యలో సభ్యత్వమును చేర్పించుటకు కారణము సంస్థలో వర్గములుండుటచే వీరికంటే వారు, వారికంటే వీరు వారి చిత్తము వచ్చినట్లు సభ్యత్వమును చేర్పించుటచే. ఒక వర్గమువారు చేర్పించిన సభ్యత్వములే కొన్ని సందర్భములో మరియొకవర్గమువారు చేర్పించుటయు కద్దు. వోట్లు కావలసినవారు వారి యిష్టులైనవారి పేర్లు సభ్యత్వ ఫారములపై వ్రాసి వారే దొంగదస్కత్తులు, వేలి ముద్రలు వేసియు, కొన్ని సందర్భములలో దరఖాస్తుదారుని సంతకము లేకుండా వేలి ముద్రలేకుండా కూడా సభ్యత్వపు దరఖాస్తులు కాంగ్రెసుసంస్థకు పంపేయుచున్నారు.

అసలు కాంగ్రెసుకు పోవాలి సభ్యత్వపు సభ్యులు ఉంటారనే సంగతి చాలామందికి తెలియనే తెలియదు. కాంగ్రెసు అంటే పదవులకోసము ప్రాకులాడువారికి మాత్రమే తెలిస్తే చాలునని కాంగ్రెసు పెద్దల అభిప్రాయమై ఉండునని తోచుచున్నది.

కాంగ్రెసు సంస్థకు పదవు పోవాలా "భ్యత్వమే పునాది కావున, సభ్యత్వమును చేర్చు నప్పుడు ప్రతి సభ్యుని కులుకునని కాంగ్రెసు సభ్యత్వముయొక్క విశిష్టతను బోధించి వారిదగ్గరనుండియే దరఖాస్తు రుసుము మామూలు చేయవలసియున్నది. యిలా చేస్తే నష్టం బలపడుటయేగాకుండ కొందరు కాంగ్రెసువాదులు చేయుచున్న క్రమశిక్షణ మైన పనులను నివారించుకల్గుటకు అవకాశ ముండును.

(తిరుపతిపురం) —అల్లూరి శేషిరావు

రష్యాలో ఈ ఏడాది పంట రాలబడి తగ్గుదల

మాస్కో, డిసెంబర్ 14: రష్యాలో 1964 కంటే1965 లో పంటరాలబడి తగ్గినట్లు సోవియట్ ప్రభుత్వాధికార పత్రిక ఇజ్వెస్తియా విస్పష్టం చేస్తోన్నట్టు "టాస్" తెలియజేసింది.

** దినఫలం **

గురువారం బుధవారాలు : డిసెంబర్ 15 బుధవారం—తిథి పంచమి. ఉదయం 8. గం. వరకు పంచమి. 16 గురువారం—తిథి పంచమి కాదు. పర్వదినం పంచమి.

శుక్రవారం : డిసెంబర్ 15 బుధవారం—తిథి పంచమి కాదు. ఉదయం గం. 9.55 వరకు పర్వదినం పంచమి కాదు. (స్థిర యోగం సామ్యం) తరువాత సామ్యం (పర్వదినం యోగం పంచమి.) 16 గురువారం—తిథి పంచమి కాదు. ఉదయం గం. 8.55 వరకు పర్వదినం సామ్యం (మాతంగ యోగం పంచమి.) తరువాత పంచమి (రాక్షస యోగం పంచమి కాదు.)

(పర్వదినము, దుర్ముహూర్తము గమనించవలెను.)

జ్యోతిష ఫలం, డిసెంబర్ 15 : సంవత్సరం ప్రారంభం తోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు కలగడం వలన తరువాత కొంచెం బాగా వున్నా, ఈ సంవత్సరం సంతృప్తికరంగా ఉండదు. మీరు స్వతంత్రంగాచేసే వ్యాపారాలంటే భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తితో సంబంధం పోటీ పెరగడంవలన తరచుగా మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. ఉద్యోగంలో ఇతరులు చేసిన పొరబాట్లకుకూడా మీరే బాధ్యత వహించవలసి వస్తుంది. మీ తాలూకు మనుషులుపోయే ప్రమాదం ఉంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధువర్గంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు అనుకూలంగా ఉంటాయి.

15-12-1965 బుధవారం

(శక సం. 1887 మార్గశిరమాసం 24)

మేషం

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. అశ్విని నక్షత్ర జాతకులకు జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ

ఆంధ్ర విశ్వ విద్యాలయం :

పరిశోధనా రంగంలో సమగ్రాభివృద్ధి

— వైస్-ఛాన్సలర్ నివేదిక

(స్వకీయ విలేకరి)

వాల్తేరు, డిశంబరు, 11 : ఆంధ్ర విశ్వ విద్యాలయం. పరిశోధనా రంగంలో సమగ్రమైన అభివృద్ధిని సాధించిందని వైస్-ఛాన్సలర్ డాక్టర్. ఎ. ఎల్. నారాయణ నేడు స్నాతకోత్సవ సభలో సమర్పించిన నివేదికలో వివరించారు.

ఆయన తన నివేదికలో ఇలా పేర్కొన్నారు. విశ్వ విద్యాలయం ప్రగతి విషయంలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంబుజేక్ల బి.ఇ. కోర్సులో మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచిలో మెరైన్ ఇంజనీరింగ్ పట్టేట్టు కూడా ప్రవేశపెట్టాము. ఈ ఏడాది పిండికోలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ఏడాది విజయవాడలో భావనారాయణ కళాశాల, ముక్కామలలో హోరియంటల్ కళాశాల వెలకొల్పడం జరిగింది. కాకినాడ పి.ఆర్. కళాశాలలో పి.యు.సి పాయింకాలపు తరగతులు ప్రారంభమైనవి. విజయవాడ ప్రభుత్వ కళాశాల బి.కాం. కోర్సు పాయింకాలము తరగతులు ప్రారంభమైనవి గుంటూరులో ఎ.సి. కళాశాలలో బి ఇడి సెక్షన్ స్థాయిపెంచి, ఆ కళాశాలను ఆంధ్ర క్రిస్టియన్ ట్రయినింగ్ కళాశాలగా మార్చారు

విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కళాశాలలో పబ్లిక్ హెల్త్ డిప్లొమా కోర్సు ఏర్పాటు చేశారు

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అంథ్రపాలజీ, థియేటర్ ఆర్ట్స్, సోషల్-వర్క్స్, సోషియాలజీ, అప్లయిడ్ ఎకనమిక్స్, కోఆపరేషన్, పాలిటెక్స్—పబ్లిక్ లడ్మిని స్టేషన్‌కు సంబంధించిన కొత్త కోర్సులు ప్రారంభించడంకాని, పాతవాటిని పునర్వ్యవస్థీకరించడంగాని జరిగింది.

సివిల్ ఇంజనీరింగ్‌లో పబ్లిక్ హెల్త్, స్ట్రక్చర్స్ హస్టర్స్ కోర్సు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో, ఎలక్ట్రికల్ మెకానిక్స్, పవర్ సిస్టమ్స్‌లో మాస్టర్ కోర్స్, మెకానికల్ ఇంజనీరింగ్‌లో మెషిన్ డిజైన్ కోర్సు వెలకొల్పారు.

కొత్త కళాశాలలు

గత రెండు, మూడు సంవత్సరాలలో బొబ్బిలిలో కొత్త ఆర్ట్స్, సైన్స్ కళాశాల, విజయనగరం, కాకినాడ, విజయనగరం, తెనాలిలో స్త్రీల కళాశాలను వెలకొల్పడం జరిగింది. ఇవి ఇప్పుడు బాగా పనిచేస్తున్నవి. 1962—63లో పర్యవేక్షక సంఘం 30 ఏండ్ల తర్వాత మొదటిసారిగా ఆంధ్ర యూనివర్సిటీకి అనుబంధించిన కళాశాలలన్నింటిని తనిఖీచేసి, నివేదిక సమర్పించింది. దీనిని అధికారులు పరిశీలిస్తున్నారు. ఇంతవరకు గడించిన అనుభవాన్ని పురస్కరించుకుని మేము విద్యావిధానంలో కొన్ని మార్పులు చేయ సంకల్పించాము యూనివర్సిటీ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్, బోధన, పరిశోధనపట్ల మాత్రమే కేంద్రీకరించాలని ఇప్పుడు మేము నిశ్చయించాము. నాలుగేండ్ల అనర్స్ కోర్సు రద్దు చేయబడినా, ఒక అంశంలో ప్రత్యేకతతో మూడేండ్ల డిగ్రీ కోర్సును మేము రూపొందించాము. ఈ స్పెషల్ కోర్సు అన్ని అనుబంధ కళాశాలలో ప్రవేశపెట్టగలమని నేను ఆశిస్తున్నాను. డిగ్రీ, మాస్టర్ డిగ్రీ కోర్సులలో ఏటా యూనివర్సిటీ పరీక్షలు పెట్టే పద్ధతికి బాగా మేము అవకాశమిచ్చాము ఇప్పుడు ఉపాధ్యాయులు ప్రయోగాలు చేయగలవు ఎ. పరీక్షకు హాజరయేందుకు అనుమతించబడింది.

మరోహాస్ గ్రాడ్యుయేట్ కేంద్రం

యూనివర్సిటీ ప్రాంతంలో మరొక పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రం వెలకట్టే అ కళాశాలను విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది. దానిపై త్వరలో నిర్ణయం తీసుకోబడగలదని నేను విశ్వసిస్తున్నాను. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో "పీలా సైకలజీ డిపార్ట్‌మెంట్" ఏర్పాటు చేయడంకోసం నేను విశ్వవిద్యాలయానికి [illegible] కలదు.

పెనన్ పథకం

విశ్వవిద్యాలయం ఇప్పుడు తన సిబ్బందికి పెన్షన్ పథకం ప్రవేశపెట్టే విషయం గట్టిగా పరిశీలిస్తున్నది. ఈ లక్ష్యకు మరొక పరిశీలనలోనూ, ఈ పథకం ప్రవేశపెట్టడం సాధ్యమని నేను ఆశిస్తున్నాను.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిశోధనా విభాగాలు చేస్తున్న కృషి భారతదేశంలోనూ, విదేశంలోకూడా గుర్తించబడుతున్నది. వ్యవసాయం, వృక్ష శాస్త్రం, రసాయన శాస్త్రం, భూగర్భ శాస్త్రం, మాథమేటిక్స్, వైద్య శాస్త్రం, ఫార్మసీ, భవుతిక శాస్త్రం, జంతు శాస్త్రంలో గత పది సంవత్సరాలలో పెద్ద ఎత్తున పరిశోధన సాగుతున్నది. ఈ పరిశోధనా విభాగాలు తమ కృషిని మరింత పెంపొందించుకోగలవని నేను విశ్వసిస్తున్నాను. అప్లయిడ్ ఎకనామిక్స్, స్టేటిస్టిక్స్ సోషల్-వర్క్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్ అనే అయిదు సాంఘికశాస్త్ర శాఖలలో పరిశోధన పథకాలుకూడా అమెరికా విద్యాసంస్థ భారత్‌తో ఎన్నికచేసిన మూడు విశ్వవిద్యాలయాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒకటి."

వాల్తేరు, డిసెంబర్13: శ్రీ పి. ఆర్డర్ పాలకు బియోఫిజిక్స్‌లోను, శ్రీ వి. రాధాకృష్ణమూర్తికి మాక్లియర్ ఫిజిక్స్‌లోను, శ్రీ ఎం. ముకుందరావు, శ్రీ బి. ఎం. శివంమ్ గారలకు భవుతికశాస్త్రంలోను, శ్రీ పి. వి. సుబ్బారావుకు మాక్లియర్ ఫిజిక్స్‌లోను, డా. పి. డి. డిగ్రీలు [illegible] ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ తీర్మానించింది.

రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఈ నెల 10వ తేదీన న్యూఢిల్లీ విజ్ఞాన భవనంలో ప్రపంచ హిందూమత సదస్సును ప్రారంభించినట్లు చిత్రం.

రాష్ట్ర వార్తలు

ఆహార పరిశ్రమలకు విద్యుత్ సరఫరా

అంక్షలు పుండరాదని మిల్లర్ల సంఘం తీర్మానం

బందరు, డిసెంబరు 13: "దేశ ఆహారానికు కావలసిన బియ్యం ఉత్పత్తి చేసే మిల్లులకు విద్యుచ్ఛక్తి సరఫరాలో 20 శాతం తగ్గించటం ప్రమాదమని గుర్తించి, ఈ ఆహార పరిశ్రమకు విద్యుత్ సరఫరాపై ఏలాంటి ఆంక్షలు లేకుండా ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా ప్రభుత్వం వారిని విద్యుత్‌శాఖ సంస్థ అధ్యక్షుని అర్థిస్తూ" బందరు మిల్లర్స్ అండ్ మర్చంట్స్ అసోసియేషన్ తీర్మానించింది.

ఈ విషయంలో అవసరమైన కృషి చేయుటకు పర్యశ్రీ రేకపల్లి సీతారామయ్య, చుండూరి అర్జునరావు, పా. లక్ష్మీనరసింహరావు, కంతేటి లక్ష్మణరావు, మేమూరి వెంకటరత్నంగారలను నియమించినారు.

శ్రీ మేమూరి వెంకటరత్నం అధ్యక్షతన క్రింద ఈ సమావేశం జరిగింది. (స్వ. వి.)

—:o:—

సరళ సంస్కృతి పరీక్షాఫలితాలు

గుంటూరు, డిసెంబరు 13: గత అక్టోబర్‌లో భారతీయ విద్యాభవన్, బొంబాయి వారిచే జరుపబడిన సరళ సంస్కృత పరీక్షలందు యీ క్రింది రిజిస్టరు చెంబర్సుగం అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని, సంస్కృత విశ్వవిద్యాలయ గుంటూరుశాఖ కార్యదర్శి శ్రీ నేతి సుబ్బారావు తెలియచేస్తున్నారు.

సంస్కృత బాలబోధ

విశేష యోగ్యత : లేదు.

ప్రథమ శ్రేణి : 3482 3483 3488.

ద్వితీయ శ్రేణి : 3473 3475.

తృతీయ శ్రేణి : 3474 3476 3478 3479 3481 3484 3485 3486 3489 3490.

సంస్కృత ప్రారంభ

విశేష యోగ్యత : 4095 4100.

ప్రథమ శ్రేణి : 4089 4090 4091 4096 4098 4103.

ద్వితీయ శ్రేణి : 4092 4094 4101 4102 4104 4105.

తృతీయ శ్రేణి : 4093 4099.

సంస్కృత ప్రవేశ

విశేష యోగ్యత : లేదు.

ప్రథమ శ్రేణి : 1776 1777 1780.

ద్వితీయ శ్రేణి : 1775 1778 1779 1785 1787 1788.

తృతీయ శ్రేణి : 1772 1773 1782 1783 1784.

పై పరీక్షలు మరల 1966 ఫిబ్రవరి 26, 27 తేదీలలో జరుగును. 1965 డిసెంబరు 30 వ తేదీలోగా అవేదనపత్రాలను కార్యదర్శి ద్వారా భారతీయ విద్యాభవన్, బొంబాయికి పంపుకొనవలెను.

రాజోలు తాలూకా ధాన్యం బియ్యం టోకు వర్తక సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

రాజోలు, డిసెంబరు 13: రాజోలులోనూ రైస్‌మిల్స్ ధాన్యం బియ్యం టోకు వర్తకులసంఘం ప్రథమ వార్షికోత్సవము ఇటీవల ఇక్కడ శ్రీ వీరభద్రపురపుందిరంలో జరిగినది. సంఘ అధ్యక్షులు శ్రీ తులా సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వెలిది వెంకటరామారావు ఉపాధ్యక్షుడు శ్రీ మంగిన గంగయ్య ప్రసంగించారు.

దేశస్వాతంత్ర్య పరిరక్షణలో అసువులు బాసిన అమరవీరులకు జోహారు అర్పించబడినవి. దేశరక్షణనిధికిగాను రూ. 5 వేలు సేకరించి పంపుటకు నిర్ణయించి, అందుకుగాను శ్రీ మంగిన గంగయ్య అధ్యక్షతన ఒక ప్రత్యేక సంఘము ఏర్పాటుచబడినది. గతసంవత్సరపు జమాఖర్చులు రాబోవు సంవత్సరపు అదాయ వ్యయ పట్టికకు ఆమోదించబడినవి. నూతన కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినది. పర్యశ్రీ శ్రీ తులా సుబ్బారావు (అధ్యక్షులు) మంగిన గంగయ్య (ఉపాధ్యక్షులు), వెలిది వెంకటరామారావు (కార్యదర్శి), కసుమూడి సత్యనారాయణరాజు, బెల్లంకొండ వెంకటరత్నం, మేడిపల్ల సూర్యనారాయణమూర్తి, ముప్పర్తి రాజారావు, బోసం వెంకటచలం, మల్లాది రామసోమయాజులు, లక్కంశెట్టి పత్తిరాజు, పర్‌కేలర్‌పల్ల ఆలీబేగ్, రాజా సుబ్బారావు కార్యవర్గ సభ్యులు. : శ్రీ రాజా సుబ్బారావు నూతన కార్యవర్గమును పుష్పమాలాంకృతులను చేశారు. ఉపాధ్యక్షులు శ్రీ మంగిన గంగయ్య వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

—:o:—

దామిరెడ్డిపల్లిలో గిడ్డంగి భవన ప్రారంభోత్సవం

రాజమండ్రి, డిసెంబరు 8 : రాజమండ్రి తాలూకా దామిరెడ్డిపల్లి గ్రామంలోని సేవా సహకార పరపతి సంఘం వారిచే నిర్మించబడిన గ్రామీణ గిడ్డంగి భవనానికి, ఈనెల 3 వ తేదీన జిల్లాపరిషదధ్యక్షులు శ్రీ బలుసు ప్రభాకరబుచ్చికృష్ణ పట్టాభిరామారావు — ప్రారంభోత్సవం చేశారు. జిల్లాకలెక్టరు శ్రీ అవధులల్లా సయ్యద్ అధ్యక్షతవహించారు. సహకార సంఘాధ్యక్షులు శ్రీ అప్పన దేవుల గంగన్న రాజానగరం సమితి అధ్యక్షుడు శ్రీ ముద్రగడ భీమరాజుగార్లు స్వాగతం చెప్పారు. (స్వ. వి.)

సైన్యంలో ఏటా 2 వేలమంది పట్టభద్రులకు కమీషన్లు

యూనివర్సిటీలో చేరే విద్యార్థులకు నిర్బంధ జాతీయ సేవాపథకం చవాన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 : సైన్యంలో అధికారిహోదాకు పట్టభద్రులను కొందరిని ఎన్నికచేసి వారిని విశ్వవిద్యాలయ విద్యార్థులకు విధిగా సైన్యంలో సేవకు 'నియోగించాలని ప్రభుత్వం సంకల్పించినట్లు రక్షణమంత్రి శ్రీ చవన్ లోక్‌సభలో శ్రీ కామత్‌కు తెలిపారు.

వీటా 2 వేల మంది పట్టభద్రులను ఎన్నికచేసి 6 నెలలపాటు శిక్షనిస్తారు. వారికి తాత్కాలిక "కమీషన్స్" హోదా నిచ్చి ఆయా యూనిట్లకు నియమిస్తారు. అక్కడ 18 నెలలు సేవ చేయాలి.

"జాతీయ సేవా పథకా సమన్వయం చేసి హయ్యర్ సెకండరీ పూర్తిచేసి విశ్వవిద్యాలయంలో చేరేటి విద్యార్థులు ముందుగా ఒక ఏడాది పాటు జాతీయ సేవ చేయాలి. వీరికి 3 నెలలపాటు కుటుంబం సైనిక శిక్షణనిస్తారు. పిదప 9 నెలలు రక్షణ కృషికి సంబంధించిన లక్షకరాల పనులలో వీరు అప్రధాన్యతలు సహా ఎక్కడయినా పనే పాల్గొనాలి."

"పట్టభద్రులు 18 నెలల శిక్షణ సేవ పూర్తి చేశాక విడుదల చేయబడతారు. అవసరం వచ్చినప్పుడు వారిని పిలుస్తారు. అట్టివారు ప్రభుత్వోద్యోగాలలో చేరగోరితే వయః పరిమితి నిబంధన వడలించబడుతుంది."

"విద్యార్థులకు సంబంధించిన జాతీయ సేవ పథకం ప్రస్తుతం ఉన్న ఎన్. సి. సి. సీనియరు డివిజన్ బటలు అనులులోకి వస్తుంది." అని వివరించారు. యువకులలో క్రమశిక్షణ, శారీరక క్షమపట్ల గౌరవం, పెంపొందించడమే ఈ పథకం లక్ష్యమన్నారు.

ఈ పథకం అంతా ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నదని, దీనిని బాగా పరిశీలించవలసి ఉన్నదని శ్రీ చవన్ చెప్పారు.

రాజోలు ప్రాంతంలో రక్షణనిధి వసూళ్లు

మంత్రి శ్రీరామస్వామి విజ్ఞప్తి

రాజోలు, డిసెంబర్ 10 : కొత్తపేట తాలూకా ముంజవరపుకొట్టు వాస్తవ్యులు శ్రీ గోవిందరాజుల వెంకట్రామశర్మ సతీమణి శ్రీమతి జానికమ్మ స్వచ్ఛందంగా 280 గ్రాముల బంగారం అప్పగించినట్లు ప్రభుత్వ ప్రధాన సచివుడు శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు చెప్పారు.

శ్రీమతి జానికమ్మను రాజమండ్రిలో ప్రధానమంత్రికి పరిచయం చేయనున్నట్లు ఆయన తెల్పారు.

ఈనెల 9 వ తేదీ సాయంత్రం ఇక్కడ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర సహకార శాఖమంత్రి శ్రీ రామస్వామి ప్రసంగిస్తూ, రాజమండ్రికి ప్రధానమంత్రి పర్యటన జయప్రదం చేసేందుకు రక్షణ నిధికి విరివిగా వగదు, బంగారం సమర్పించి, జిల్లా అధికారులను మరోకసారి నిరాటంకపరిచి విజ్ఞప్తి చేశారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ రామలింగరాజు, జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ పంతం ప్రసాదరావు. ప్రధాన సచివుడు శ్రీ సుబ్బరాజు, రాజోలు సమితి అధ్యక్షుడు శ్రీ మంగినగోపాలంగారలు రక్షణనిధికి విరాళాలు యిచ్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఆకుల శ్రీరాములు అక్కడికక్కడ బంగారు ఉంగరం విరాళం మిచ్చారు.

రాజోలు సమితివారు ఇంతవరకు 30 వేల రూపాయలకుపైగా వసూలు చేసినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

ఆహార ధాన్య విక్రయం

మహబూబ్‌నగర్‌లో ఉత్తరువు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 10 : జడ్చర్ల, మహబూబ్ నగర్‌లోని, బియ్యం, ధాన్యం టోకు వర్తకులు, వారి వద్ద నిల్వలో 75 శాతం, ఆహార వ్యాపార సంస్థ, మహబూబ్ నగర్ శాఖకు మినహాయించి ఇంకెవరికీ అమ్మరాదని ఉత్తరువులు జారీచేయటం జరగింది. జిల్లాలో ధాన్య విక్రయం క్రమపద్ధతిలో సాగించుటకు పెద్ద మొత్తములో ఆహార వ్యాపార సంస్థ ధాన్యం నిల్వచేసే అవకాశం కలిగించుటకు, ఈ చర్య తీసుకొనటం జరిగింది.

వర్తకులు తమ ధాన్యం నిల్వలో 25 శాతం స్థానికంగ ఉన్న చిల్లర వర్తకులకు విక్రయించవచ్చు. ఈ ఉత్తర్వు జిల్లాతో ఇతర ప్రాంతాలకుకూడా వర్తిస్తుంది.

గ్రామాధికారినుంచిగాని, సర్పంచ్‌నుంచిగాని గుర్తింపు పత్రం ఉంటేగాని, వినియోగదార్లకు ధాన్యం విక్రయించరాదనికూడా టోకు వర్తకులకు ఉత్తరువు చేశారు. బ్లాక్ మార్కెటుకు ధాన్యం దొంగ రవాణా అరికట్టేందుకు ఈ చర్య తీసుకొనటం జరిగింది.

మహబూబ్‌నగర్ జిల్లా రక్షణనిధి సమర్పణం

మహబూబ్‌నగర్, డిసెంబర్ 10 : జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్.ఎస్. అచంట, ఐ.ఎ.ఎస్. అధ్యక్షతను, మహబూబ్‌నగర్ జిల్లా రక్షణ సంఘం పునర్నిర్మించటం జరిగింది. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె.కె. రెడ్డి ఉపాధ్యక్షులుగాను, కలెక్టరు పర్సన్ అసిస్టెంట్ శ్రీ రాజారామకరణ్, కార్యదర్శిగాను నియమితులయ్యారు.

జిల్లా రక్షణ సంఘంలో మొత్తము, 22 సభ్యులు ఉంటారు. పార్లమెంటు సభ్యులు శ్రీ పి. హనుమంతరావు, శాసనసభ్యులు అయిన శ్రీ ఎం. రామిరెడ్డి, శ్రీ రామచంద్రరావుకల్యాణి, శ్రీమతి కుముదినీదేవి, శ్రీమతి శాంత బాయి, పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ సత్యూరు అంగయ్య, శ్రీ కె. సిద్దిలింగప్ప, వీరంతా రక్షణ సంఘంలో సభ్యులు. అప్పం పేట, మనపాడు, సమితుల అధ్యక్షులు కూడా ఇందులో సభ్యులుగా చేర్చుకోబడ్డారు.

వేంపాడు పాఠశాలలో పొదుపు ఉద్యమం

తరిగొప్పుల, డిసెంబర్ 9 : గన్నవరం సమితిలోని వేంపాడు అప్పర్ప్రైమరీ స్కూలు స్కూలులో శ్రీ వి. వెంకటరత్నం అధ్యక్షతన సమావేశం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్.వి.బి.వి. ప్రసాదరావు తమ స్కూలు 4, 5, 6 తరగతుల విద్యార్థులు వారానికొక పావలా వంతున సేవింగ్స్ సర్టిఫికెట్లు కొనుట ద్వారా రు. 111 పొదుపు చేశారని తెలియజేశారు. శ్రీ కె.వి. సుబ్బారెడ్డి విద్యార్థుల పొదుపు ఉద్యమాన్ని ప్రసంశించారు. శ్రీ వి.బి. అప్పారావు వందన సమర్పణచేశారు.

మార్కాపురంలో ఎన్. టి. ఆర్. బృందం

మార్కాపురం, డిసెంబర్ 8 : దేశరక్షణ నిధి సేకరణ నిమిత్తం వినోద ప్రదర్శనలిచ్చేందుకు శ్రీ ఎన్.టి. రామారావు బృందం ఇటీవల ఇక్కడకు వచ్చినప్పుడు ముగ్గురు యువకులు తమ బంగారు ఉంగరములను సమర్పించారు. రామారావు బృందం 1½ గంటలసేపు రక్షణనిధికి వీధులలో యాచించారు. సుమారు 5 వేల రూపాయలు వసూలైనట్లు అంచనా.

శ్రీ రామారావు ప్రేక్షకులలో క్రమశిక్షణను కొనియాడారు. అవు బృందంలోని ఇతర నటీనటులను పరిచయం చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి మార్కాపురంలో కళాశాల స్థాపనకు ఒక ప్రదర్శన ఇవ్వడానికి శ్రీ రామారావు అంగీకరించినట్లు ప్రకటించారు. డి.ఎస్.పి. శ్రీ అబ్దుల్ సత్తార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గోవిందస్వామి, వారు సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లు చేశారు. (స్వ.వి.)

* * *

బుగ్గయ్యపేట, డిసెంబర్ 13 : స్థానిక జనసంఘం కార్యవర్గ సమావేశం ఈనెల 5వ తేదీన జరిగింది. బాలి హిందూ విద్యాలయం చేరుతో హిందూత్వమును పాలించవలసిన ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. హైదరాబాద్—విజయవాడ రాత్రి బస్సుసర్వీసును బుగ్గయ్యపేట మీదుగా నడిపించాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు. (స్వ.వి.)

బందరులో సోడాయాష్ ఫ్యాక్టరీ స్థాపించాలి

జిలా వాణిజ్యమండలి తీర్మానం

బందరు, డిసెంబరు 8 : రాష్ట్రంలో త్వరలో ఏర్పాటుకాబోయే సోడాయాష్ ఫ్యాక్టరీ బందరులో స్థాపించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థను కోరుతూ కృష్ణాజిల్లా వాణిజ్య మండలి కార్యవర్గం నిన్న శ్రీ దారా విశ్వేశ్వరరావు అధ్యక్షతన సమావేశమయి తీర్మానించింది. (స్వ. వి.)

పోలవరంలో కూరగాయల మార్కెట్‌కు ప్రారంభోత్సవం

బందరు, డిసెంబరు 9 : బందరు తాలూకా పోలవరం గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటైన కాయగూరల, పండ్ల మార్కెట్‌కు బందరు సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు ఈనెల 5 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ కొల్లిపర హనుమంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ తమని వీరభద్రరావు జండా (పతాకం)ను ఆవిష్కరించారు. శ్రీ బి. కె. ఆంజనేయులు (బి.డి.ఓ.) ప్రసంగించారు.

సమావేశానికిముందు పూరేగింపు జరిగింది. (స్వ. వి.)

రక్షణ నిధికి విద్యార్థులపై ఒత్తిడి

కాకినాడలో సంఘటన

కాకినాడ, డిసెంబరు 10 : ఇక్కడ గాంధి నగరంలోని మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు ఒక్కొక్కరు బలవంతంగా రక్షణనిధికి రూపాయలంటూ చెల్లించవలసి వస్తున్నది. రసీదులు యివ్వలేదు. చెల్లించలేని వారిని పరిగణలనుంచి వెళ్లిపోవలసిందిగా ఆదేశిస్తున్నారు. హాజరుకాకుండా నూర్చుచేసి, రూపాయి తీసుకురానట్లయితే రిజిస్టర్‌లో పేరు కొట్టివేస్తామని బెదరిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుని ఈ విషయమై అడుగగా, పురపాలక సంఘం ప్రత్యేకాధికారి ఆదేశాలతో తాను వ్యవహరిస్తున్నట్లు ఆయన 'ఆంధ్రపత్రిక' విలేకరికి తెలియజేశారు. (స్వ. వి.)

గుడివాడలో ధర్మవైద్యశాలకు ప్రారంభోత్సవం

గుడివాడ, డిసెంబర్ 9 : స్థానిక రోటరీ క్లబ్, భారత్ వైద్య సంఘం స్థానిక శాఖల ఆధ్వర్యాన ఇక్కడ ఐ. ఎం. ఎ. భవనంలో నూతనముగా ప్రారంభించబడిన ఉచిత వైద్యశాలకు డాక్టర్ కాజ కృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు. సబార్డినేట్ జడ్జి శ్రీ ఆర్. నాగేశ్వర్ సభకు అధ్యక్షత వహించారు.

సర్వ శ్రీ పి. ఎల్. నరసింహారావు, జి. వి. అప్పారావు, టి. ఎల్. పెరుమాళ్ళగారలు ప్రసంగించారు. రోటరీక్లబ్ కార్యదర్శి శ్రీ కె. టి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు. శ్రీ కరెడ్ల వరదింహారావు వైద్యశాలకు స్ప్రింగ్ మంచము, ఫ్యాను బహూకరించారు. (స్వ. వి.)

చమురు పరిశ్రమలో ప్రభుత్వ రంగానిదే పైచేయి కావాలి

లోక్‌సభలో కబీర్ స్పష్టీకరణ : విదేశీ కంపెనీలు శాసించలేవు : కిమ్యూనిస్టు తీర్మానం వోటమి

న్యూఢిల్లీ, డిసెంబరు 11: చమురు పరిశ్రమలో ప్రభుత్వరంగానిదే పైచేయి కావటం ప్రభుత్వ లక్ష్యమని అయితే విదేశీ కంపెనీలు కూడా ప్రయోజనకరమైన పాత్రను నిర్వహించవలసి ఉన్నదని, పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ హుమాయూన్‌కబీర్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

చమురు పరిశ్రమను జాతీయం చేయాలన్న శ్రీ పి. కె. వాసుదేవన్ నాయరు (కమ్యూనిస్టు) తీర్మానంపై చర్చను ముగిస్తూ పశ్చిమ ప్రజాళికి ఆధారకు చమురును శుద్ధిచేసే శక్తిలో 2/3 వంతును ప్రభుత్వరంగంలోను తలమానాది ప్రయోజనం రంగంలోను ఉంటుంది సూచించారు. విదేశ కంపెనీలు మన కాపలాకు, నిబంధనలకు లోబడే పని చేస్తాయని స్పష్టం చేశారు. ఇది సమంజసం వంత మాత్రం ఆగేశించబడదని కూడా విన్నారు. 1971 నాటికి దేశానికి కావలసిన క్రూడాయిల్‌లో ½ వంతును పైగా మనదేశంలోనే ఉత్పత్తిచేస్తారు. పైగా పరిశీలిలో మరి భాగం ప్రభుత్వ చమురు సంస్థ ఆధీనంలో ఉంటుందని కూడా చెప్పారు.

తీర్మానం 96—16 వోట్ల తేడాతో త్రోసిపుచ్చబడింది.

—:o:—

గుడివాడ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం

గుడివాడ, డిసెంబరు 8 : స్థానిక కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం శ్రీ రావి శోభనాద్రిరావు అధ్యక్షతన జరిగింది. బ్యాంకు నిర్వహించి 2 నెల బోనస్ యిచ్చుటకు, 1966 లో బ్యాంకుకు బ్రాంచి యిచ్చుటకు చేయుటకు రజతోత్సవం జరపదానికి తీర్మానించారు.

ఉద్యోగులు, పట్టుదలతోను పనిచేసిన సిబ్బందిని అధ్యక్షులు అభినందించారు. కార్యదర్శి శ్రీ ఎం. రామలింగశాస్త్రి వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

భారీ విద్యుత్ పరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

విద్యుచ్ఛక్తిఅభివృద్ధికిఅవసరమనిబైజల్ ఉద్ఘాటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 11: విద్యుచ్ఛక్తి అభివృద్ధిని త్వరితం చేయటానికి పరిశ్రమలాలం సాధనములకు సాధ్యమైనంత త్వరగా కాలంలో భారీ విద్యుత్ పరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధన అత్యవసరమని, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ భోపాల్ కర్మాగారం అధ్యక్షులు శ్రీ జి. సి. బైజల్ నేడిక్కడ అన్నారు.

రామచంద్రపురం భారీ విద్యుత్ కేంద్రం వద్ద, భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్వాగతమిస్తూ శ్రీ బైజల్ పై విధంగా అన్నారు.

ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికానికి, పుష్కలంగా విద్యుచ్ఛక్తి అభివృద్ధి అవసరమని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతదేశంలో మొత్తం విద్యుదుత్పాదక శక్తి 20 లక్షల కిలోవాట్లు ఉండేదని, ప్రణాళికబద్ధంగా ఉత్పాదక శక్తిలో పెరుగుదల సంభవించిందని ఆయన అన్నారు. రెండవ ప్రణాళికాంతానికి 57 లక్షల కిలోవాట్లకు ఉత్పత్తి శక్తి పెరిగిందని, ప్రస్తుత ప్రణాళికాంతానికి 103.4 లక్షలకు పెరగగలదన్నారు. నాలుగవ ప్రణాళికలో మొత్తం ఉత్పాదక శక్తి 220 లక్షల కిలోవాట్లకు పెరగగలదని ఆశిస్తున్నామన్నారు.

ఆయన యింకా ఇలా అన్నారు: "స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, గత ఆర్థిక సంవత్సరాంతం వరకు మొత్తం 860 కోట్ల రూపాయల భారీ విద్యుత్‌పరికరాలను దిగుమతి చేసుకోవటం జరిగింది. అంతపెద్ద మొత్తాలలో విదేశీమారకం ఖర్చు చేసినా, ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తి అవసరాలకు చాలటం లేదు."

"నిజానికి, తీవ్రమైన విద్యుత్ కొరత పరిశ్రమలను దెబ్బతీస్తున్నదని వింటున్నాము. విద్యుదుత్పాదనను పెంచటానికి, విదేశీమారకం పొదుపు చేయటానికి, భారీ విద్యుత్ పరికరాల ఉత్పత్తిలో, సాధ్యమైనంత త్వరగా స్వయం పోషకత్వం సాధించటం అత్యవసరం."

భారీ విద్యుత్ పరికరాలను ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని భోపాల్‌లో మొదటగా స్థాపించారని ఆయన అన్నారు. 1960 నాటికి ఈ ఫ్యాక్టరీ పాక్షికంగా ఉత్పత్తి ప్రారంభించిందనీ, ప్రస్తుతం స్టీంటర్బైన్లను, టర్బో ఆల్టర్‌నేటర్‌లను హైడ్రోటర్బైన్లను, జనరేటర్లను, ట్రాన్స్‌ఫార్మర్లను, తదితర పరికరాలను ఉత్పత్తి చేస్తున్నదని ఆయన చెప్పారు.

ఆ తర్వాత సమీక్ష జరుపగా, అదనంగా మరికొన్ని ఫ్యాక్టరీలను వెంకొల్పవలసిన అవసరం కనిపించిందని, తిరుచినాపల్లిలో ఒక హైప్రెషర్ బాయిలర్ ఫ్యాక్టరీని, హైదరాబాద్, పిర్జాదిగూడలో రెండు భారీ విద్యుత్ పరికరాలకర్మాగారాలను వెంకొల్పాలని 1960లో నిశ్చయించబడినదనీ, ఆయన చెప్పారు.

నాలుగవ ప్రణాళిక కాలంలో, పిర్జాదిగూడ ప్రాజెక్టుకోసం ఒక 12 మెగావాట్ల టర్బో సెట్టు, దేశంలోని యితర వివిధ విద్యుత్ప్రణాళికల నిమిత్తం ఎనిమిది 65 మెగావాట్ల టర్బో సెట్టు, ఏడ

జాతీయస్థాయిలో జరిగే వామపక్షాల సభలు

ఐక్య సంఘటనల సభ్యులు హాజరు కావడానికి సీపీఐ ఢిల్లీసభ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 14:

వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్న వామపక్ష ఐక్య సంఘటనల లోని సభ్యులు, వారు కోరితే, అఖిల భారత స్థాయిలో జరిగే వివిధ వామపక్షాల సమావేశాలకు హాజరు కావడానికి అనుమతించాలని నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

ఇక్కడ జరుగుతున్న తొమ్మిది రోజుల ఎక్జిక్యూటివ్ ప్రతినిధుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది. ప్రజాసోషలిస్టు పార్టీ ఈ సమావేశంలో పాల్గొనడంలేదు.

అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలు మహారాష్ట్ర, గుజరాత్ జనతా పరిషత్, పీజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ, రిపబ్లికన్ పార్టీ, రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ, కార్మిక లోక్ లాలి (కేరళ) పార్టీలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి. ఇటువంటి సమావేశం జరగడం ఇది మూడవసారి.

పశ్చిమ బెంగాల్ మొదలైన రాష్ట్రాలలో వామపక్ష ఐక్య సంఘటనలు పని చేస్తున్నాయి వాటి కార్యకలాపాలు ముఖ్యంగా స్థానిక సమస్యలకు పరిమితమై ఉన్నాయి. తొమ్మిది వామపక్షాలు తీసుకున్న నిర్ణయం వల్ల ఐక్య సంఘటనలలోని వివిధ సభ్యుల కార్యకలాపాలు విస్తృతం కానున్నవని తెలుస్తున్నది.

ఆహారం, కార్మికుల కోర్కెలు, చమురు పరిశ్రమ జాతీయీకరణ, పారిశ్రామిక పునరుద్ధరణ వంటి సమస్యలపై అతివాద పార్టీల నాయకులు తీర్మానాలు ఆమోదించారు. దేశ, అంతర్జాతీయ సమస్యలు పెక్కింటిపై వీరు విభిన్నాభిప్రాయానికి రాలేక పోయారు.

రాబోయే సార్వత్రిక ఎన్నికలు చర్చలలో ప్రముఖంగా ఉన్నప్పటికీ, ఎన్నికలు పొత్తులు విషయం త్రోసి పుచ్చబడ్డాయి.

ఆహార పరిస్థితిపై చేసిన తీర్మానంలో మూడవ్యక్తీకరణలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరారు. రైతులకు గిట్టుబాటైన ధరలు నిర్ణయించి ప్రోత్సాహించాలని అభ్యర్థించారు.

కార్మిక వర్గం పట్ల యాజమాన్యం వారు కనబరుస్తున్న వైఖరిని ప్రతిఘటించేందుకు, యాజమాన్యం వారిపట్ల ప్రభుత్వం అనుకూల వైఖరిని ఎదుర్కొనేందుకు సార్వత్రిక సమ్మెతో సహా అన్ని రకాల పోరాటాలు తీవ్రతరం చేయాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర స్థాయిలో త్రైపాక్షిక సంఘాలను ఏర్పాటు చేయాలని భారత కార్మిక మహాసభ తీసుకున్న నిర్ణయాలు ఇంతవరకు అమలు జరగలేదని వామపక్షాల నాయకులు పేర్కొన్నారు.

యాజమాన్యం వారు కార్మికుల పట్ల అనుసరిస్తున్న కఠిన వైఖరిని అనుసరిస్తున్నారని పేర్కొన్నారు.

—:o:—

కాంగ్రెసుకు వామపక్ష ప్రతిఘటన

రాబోయే సార్వత్రిక ఎన్నికలపై నంబూద్రిపాద్ ఆశాభావం

'అలీపుర్, డిసెంబర్ 14: రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వామపక్షాలన్నీ కాంగ్రెస్ పార్టీని సమైక్యంగా ప్రతిఘటించగలవని అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ మొన్న ఇక్కడ విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగిన గంభీరంగ సభలో మాట్లాడుతూ ఆశాభావం వ్యక్తపరిచారు.

వామపక్షాల ప్రతినిధుల మధ్య ఇప్పుడు జరుగుతున్న సమావేశం, వారు కొంతవరకు పునరాలోచించేందుకు దోహదం చేయగలదని, కార్యాచరణలో సమైక్యతను సాధించగలదని ఆయన అన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానం గ్రామీణప్రాంతాలలో ధనవంతులకు లాభదాయకంగా వున్నదని, ఈ విధానం దేశం దిగుమతులపైన ఆధారపడేట్లు చేస్తున్నదని కావున దానిని ప్రతిఘటించాలని శ్రీ నంబూద్రిపాద్ కోరారు.

శ్రీ నంబూద్రిపాద్ మొన్న సాయంత్రం నగరంలో ఒక బహిరంగ సభలో మాట్లాడవలసివుంది. అయితే ఆ సభను జిల్లా అధికారులు 144వ సెక్షన్ కింద నిషేధించారు.

అంతకు ముందు శ్రీ నంబూద్రిపాద్ ఇక్కడకు రైలులో రాగానే ప్లాట్‌ఫారం వద్ద చేరినజనం ఆయనకు అనుకూలంగాను, ప్రతికూలంగాను కూడా నినాదాలు చేశారు. జనసంఘంవారు నల్లజెండాల ప్రదర్శన జరిపారు.

శాంతి భద్రతలను కాపాడేందుకు, స్టేషన్ వద్ద నగరంలోనుకూడా పోలీసు బందోబస్తు ఏర్పాటయింది.

Printed and Published for Nageswara Rao Estates Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3. Editor S. Sambhu Prasad Phone: Vijayawada 2667, 0662



ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈనెల 11వ తేదీన హైదరాబాద్ వచ్చినప్పుడు బేగంపేట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి సభ్యులు స్వాగతం యిస్తున్న దృశ్యం.

సోవియట్ రచయిత మైఖేల్ షోలాఖోవ్

మార్చిలో భారత్ పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 14; ఈ ఏడాది సాహిత్యంలో నోబుల్ బహుమతి పొందిన సోవియట్ రచయిత శ్రీమైఖేల్ షోలాఖోవ్, ఆజాద్ స్మారక ప్రసంగాలు యిచ్చేందుకు, వచ్చే మార్చి నెలలో భారత దేశానికి వస్తారు.

విదేశాలలోని సోవియట్ మైత్రీ, సాంస్కృతిక సంఘాల ఉపాధ్యక్షుడు శ్రీ ఇ. వి. ఇనానోవ్ ఈ విషయం నిన్న ఇక్కడ ప్రకటించారు.

భారత సోవియట్ సాంస్కృతికసంస్థ అధ్యక్షుడైన ప్రముఖ మన దేశంలో పర్యటిస్తున్న సాంస్కృతిక ప్రతినిధి వర్గానికి శ్రీ ఇనానోవ్ నాయకుడు. ఈ ప్రతినిధివర్గంలో ముగ్గురు సభ్యులు వున్నారు. వీరు మన దేశంలో 15 రోజుల పర్యటన ముగించుకున్నారు.

—:o:—

పరంగల్ వద్ద బస్సు ప్రమాదం

ఒకరి మరణం: ఇద్దరికి బలమైన గాయాలు

హైదరాబాదు, డిసెంబర్ 13: ఇక్కడికి సుమారు 100 మైళ్లదూరంలో వరంగల్ వద్ద యీ మధ్యాహ్నం జరిగిన బస్సు ప్రమాదం ఫలితంగా ఒక విద్యార్థి మరణించాడు. ముగ్గురికి గాయాలు అందుకు ఇద్దరికి బలమైన గాయాలు. తగిలాయి. రోడ్డు అవతల పక్క అధికారులు యీ విషయమై యీ విధంగా తెలుపుతున్నారు. ఒక రాత్రి విద్యార్థులు కొందరు జనసమ్మర్దంలో ఉన్న ఒక ఆర్. టి. సి. బస్సులోకి ఎక్కారట. 'ఫుట్ బోర్డు' మీద నిలుచున్నారు. బస్సు ఒక చోట కొంచెం వంకర తిరిగినప్పుడు 'ఫుట్‌బోర్డు' మీద ప్రయాణం చేస్తున్న యీ విద్యార్థులు ఒక ఎలెక్ట్రిక్ స్తంభానికి కొట్టుకున్నారుట. ఆ కారణంగా నలుగురు క్రిందపడిపోయారు. ఒకరు అక్కడే వెంటనే మరణించారు. మరో ముగ్గురికి గాయాలు తగిలాయట. గాయాలు తగిలిన విద్యార్థులను ఆసుపత్రిలో చేర్చారుట.

ఆర్. టి. సి. ట్రాఫిక్ మేనేజరుమీద వెంటనే వరంగల్‌నుంచి యీ ప్రమాదం జరిగిన చోట వెంటనే దర్యాప్తు చేయవలసిందిగా రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు ఆదేశాలిచ్చారు. విద్యార్థి మరణం పట్ల శ్రీ రాజు తమ గాఢ సంతాపాన్ని ప్రకటించి వారి కుటుంబానికి తమ సానుభూతి అందజేశారు.

భారత్ చైనాతో సమ ఉజ్జీ కాకతప్పదు

పార్లమెంటుకాంగ్రెస్‌పై కార్యకర్తలకు సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13: ఆసియాలోని ఒక అగ్రరాజ్యంగా భారతదేశం కమ్యూనిస్టు చైనాలో సమాన ప్రతిపత్తిని సాధించుకునే విషయం ఆలోచించటం అవసరమన్న సమ్మేళన ఇటీలి సమితి సర్వప్రతినిధిసభకు భారత ప్రతినిధిగా వెళ్ళినప్పుడు తమకు కలిగిందని పార్లమెంటు కాంగ్రెసు పార్టీ కార్యకర్తలకు శ్రీ కె. సి. పంత్ నేడు ఇక్కడ చెప్పారు.

భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఉండేట్లుగా కమ్యూనిస్టుచైనాకు కొద్ది సంవత్సరాలలో సమితి సభ్యత్వం లభించే అవకాశాన్ని భారతదేశం గుర్తించాలనికూడా శ్రీ పంత్ విదేశీయులతో ఇష్టాగోష్ఠి చర్చలు జరుపుతూ తెల్పారు.

ఆసియాలో బలాబలాలు తులనాత్మకంగా ఉంచేందుకు భారతదేశం ఈ దిగువ లక్ష్యాల సాధనకు కృషి చెయ్యాలని శ్రీ పంత్ సూచించారు. (1) భద్రతామండలిలో తనకు శాశ్వత స్థానం సంపాదించుకోవాలి. దేశసమగ్రత, జనాభా, ఆసియాలో తనకు గల కీలకస్థానం దృష్ట్యా, భారత్ ఈ హోదా పొందటం సముచితం (2) స్వల్పస్వరూపిత అణ్వస్త్రాలు తయారు చేసుకునేందుకు సాంకేతికంగా సంసిద్ధత, సంకల్పం ఉండాలి.

ప్రపంచ పరిస్థితి ఇటీలి సంపత్తులలోని బాగావారి హోయిందని, ముప్పుమాట ఇంకా మారిపోగలదని, ఈ స్థితిలో భారత దేశం బ్రిటిష్‌వారు కోరుతున్నట్లుగా పాకిస్తాన్‌తో సమఉజ్జీగా ఉండేలు కు ప్రయత్నించటంతో సంతృప్తి చెందే వీలు లేదని కూడా శ్రీ పంత్ అన్నారు.

వచ్చే సంవత్సరమో ఆ పైన సంవత్సరమో చైనాకు సమితిలో ప్రవేశం లభించటం తథ్యమని ఆయన చెప్పారు. సమితిలో చైనాకు సభ్యత్వం ఉండటం సమంజసమే అయినా భద్రతామండలిలో దానికి శాశ్వతసభ్యత్వం లభించినట్లయితే "మనకు చిక్కులు ఏర్పడటం ఖాయమ"ని ఆయన హెచ్చరిక చేశారు.

యువజన కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణ

శ్రీ దినేష్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 : యువజన కాంగ్రెస్‌ను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు ఢిల్లీ శాంతిశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు. యువజన కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణ పని హోలాన్ని శ్రీ దినేష్‌సింగ్ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం కింద యువజన కాంగ్రెస్‌ను జాతీయ యువజనోద్యమంగా తయారు చేయడమే ఉద్దేశమని ఆయన తెల్పారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆయారాష్ట్రాల ముఖ్యమంత్రులలోను, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులలోను సంప్రతించి, అన్ని రాష్ట్రాల యువజన కాంగ్రెస్ సంఘాల స్థానే కొత్తగా అడహాక్ కమిటీలను ఏర్పాటు చేశారని శ్రీ దినేష్‌సింగ్ వివరించారు.

అయితు రాష్ట్రాలలో అప్పుడే అడహాక్ కమిటీలు ఏర్పాటైనవనీ, మిగతా రాష్ట్రాల విషయంలో, జైపూర్ కాంగ్రెస్ మహాసభలు జరిగేలోగా ఏర్పాటవుతాయనీ ఆయన చెప్పారు.

యువజనోద్యమాన్ని ప్రస్తుతం చిన్నపిల్లలు, 45 ఏండ్ల వయస్కులు గాక, 35 ఏండ్ల వరకు మాత్రమే పరిమితం చేస్తున్నట్లు శ్రీ దినేష్‌సింగ్ వెల్లడించారు. 35, 40 ఏండ్ల మధ్యవయస్సు వారిని వివిధ రాష్ట్రాలలో పనిచేసే సంఘాల సభ్యులుగా మాత్రమే నియమించాలనే విషయం పరిశీలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పథకాల విద్య, పారిశ్రమిక చర్యలు మొదలైన వాటిలో పాల్గొనడమే యువజన కాంగ్రెస్ భవిష్యత్ కార్యక్రమమని శ్రీ సింగ్ తెల్పారు. ఆడహాక్ కమిటీల స్థానే కొత్త ఎన్నికలు సాధ్యమైనంత త్వరలో జరగగలవని ఆయన వివరించారు.

రేడియో సంగీత సమ్మేళనం

రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 13; రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు, ఆకాశవాణి పదికొండవ రేడియో సంగీతసమ్మేళనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్, హిందూస్థానీ, కర్నాటక సంగీత సాంప్రదాయాలు రెండూ సమ్మేళనం పొందాలని, అందుకుఅందరూ కృషిచేయాలని సూచించారు.

ఈ దృష్ట్యా ఏటా జరిగే యీ రేడియో సంగీత సమ్మేళనం ప్రయోజనకరంగా పుట్టనని యీ వార్షికోత్సవాలను రాష్ట్రపతి శ్లాఘించారు. ఈ సభకు భారతీయ సంగీత లంగోపాధ్యాయులైన కొందరు విదేశీ కళాకారులు గూడ హాజరయినారు. రేడియో సమాచార మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. "పూర్వకాలంలో, మహారాజులు, సంగీతాన్ని పోషించారు. ఇప్పుడు, ప్రజలే నాయకులను ప్రోత్సహించాలి. గాయకులకు ప్రజలకు సుధర్మ పట్ల హితత్వం నెలకొల్పటం ద్వారా సంగీతానికి ప్రజాపోషణాన్ని లభింపచేయటానికి ఆకాశవాణి కృషిచేస్తోంది." అని శ్రీమతి ఇందిరా గాంధి అభిభాషించారు.

భారతీయ సంగీత కళ విషయంలో మన మత భేదాలేవీ లేవనీ అది సంపూర్తిగా జాతీయమైనదనీ, హిందూ, మహమ్మదీయులు సమానంగా భారతీయ సంగీతానికి ప్రోది చేశారని శ్రీమతి ఇందిర అన్నారు.

రాష్ట్రపతి, తమ ప్రారంభోపన్యాసంలో సంగీతం, భారతీయ సంస్కృతిలో ప్రముఖపాత్ర వహించిందన్నారు. ఏ సంస్కృతికైనా, ఏ నాగరికతకైనా, సంగీతం ఆత్మవంటిదని రాష్ట్రపతి వివరించారు.

సంగీతం, నృత్యం వంటి కళలలో అభినివేశం ఉండటం, సంస్కృతిలో మార్పు లకు చాలా అవసరం అని, తెలియ చేశారు.

శరీర పోషణకు, సుస్థితికి వ్యాయామం ఎంత అవసరమో, ఆధ్యాత్మిక ప్రగతికి మనోధార్ఢ్యతకి సంగీతం అంత అవసరమని, ప్రజలు గుర్తెరగాలని డాక్టర్ రాధాకృష్ణన్ అభిభాషించారు.

రాష్ట్రపతి ప్రారంభోపన్యాసం అనంతరం, ప్రఖ్యాత షహనాయి వాద్య నిపుణుడు శ్రీ బిస్మిల్లాఖాన్ వాద్యకచ్చేరీ జరిగింది. మొదట, నిర్ణయించిన రాష్ట్రపతి కార్యక్రమం ప్రకారం వెంటనే వెళ్లవలసి ఉన్న రాష్ట్రపతి షహనాయి కచ్చేరీ పూర్తి అయ్యే వరకు సభలో ఉండిపోయారు.

ఆసియా దేశాల ఆర్థిక మహాసభ

ఏప్రిల్‌లో టోక్యోలో ఏర్పాటుకు సన్నాహాలు

టోక్యో, డిసెంబర్ 14: వచ్చేఏప్రిల్‌లో టోక్యోలో పది ఆసియా దేశాల ఆర్థిక మహాసభ జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు జపాన్ ప్రధానమంత్రి శ్రీ ఇసాకు సాటో నిన్న ధ్రువపరిచారు.

బర్మా, కాంబోడియా, ఇండోనేసియా, లావోస్, మలేసియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, థాయిలెండ్, దక్షిణ వియత్నాంలకు అప్పుడే ఆహ్వానాలు పంపారు.

ఆసియాలో సత్వరం ఆర్థికాభివృద్ధి చేసే మార్గాలను గురించి ఈ మహాసభ పరిశీలిస్తుంది.

—:o:—

వర్గ పోట్లాట మూలంగా కడపజిల్లాలో ఒకరి మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 13 : కడప జిల్లా వక్కలదిన్నె గ్రామంలో శనివారం జరిగిన వర్గ పోట్లాట మూలంగా ఒకరు మరణించారు. ముగ్గురికి తీవ్రంగా దెబ్బలు తగిలాయని యిక్కడికి సమాచారం అందింది. 12 మంది అక్రమంగా దారుణ ఆయుధాలు ధరించి ఇ. సుబ్బారెడ్డి అనే వ్యక్తి మరి ముగ్గురితో తిరిగి మమ్ముండంగా మీద పడి నలుగురిని కొట్టారని, అందులో ఒకరు వెంటనే చనిపోయారని చెప్పబడుతోంది.

విజయనగరం పబ్—కలెక్టర్, శ్రీ బి. వి. రామారావు, ఐ. ఎ. ఎస్., (హైదరాబాద్ తూర్పు) పబ్—కలెక్టర్‌గా శ్రీ కె. జయభారతరెడ్డి స్థానే నియమితులయారు.

భారత్‌లో క్షామనివారణకు మిగులు దేశాల సహకారం

వాషింగ్టన్ పత్రిక సూచన

వాషింగ్టన్, డిసెంబర్ 14: భారత దేశంలో క్షామ పరిస్థితిని కట్టుదిట్టంగా ఎదుర్కొనేందుకుగాను, అమెరికాతోపాటు, ఇతర మిగులుదేశాలు కూడా భారత్‌కు తోడ్పడగలందని 'వాషింగ్టన్ ఈవెనింగ్‌స్టార్' పత్రిక నిన్న సూచించింది.

అమెరికా గోధుమల ఎగుమతి పెంపుచేసిన విషయం ఈ వార్తా పత్రిక వ్యాఖ్యానిస్తూ, అమెరికా తీసుకున్న చర్యలు పరిస్థితిని కొద్దిగా వెరుగు పరచగలవని, భారత వ్యవసాయరంగం యిబ్బందులను నివారించగలవని పేర్కొన్నది.

ఈ పరిస్థితిని భారతీయులు తమకు తాముగా మార్చలేమే పరిష్కరించుకొనగలరని ఆ పత్రిక ప్రకటించింది. భారతీయులు ఇంతవరకు పారిశ్రామికీకరణకు ఎగబడడంలో అతిలోత్పత్తి, పంపిణీ సమస్యల విషయాలలో వాస్తవానికి వారు ఏమీ కృషి చూపినట్లు లేదని ఆ పత్రిక వివరించింది.

ఆ పత్రిక ఇలా వివరించింది. "పారిశ్రామికీకరణ అటుంచి భారత వ్యవసాయరంగ అభివృద్ధికి మూడు అంతరాయాలు కారణం. ఎరువుల పరిశ్రమ అభివృద్ధికి అమెరికాకు చెందిన స్పైరేటు వ్యాపార సంస్థలతో సహకరించేందుకు పిడి వాదాన్ని పట్టుకొని వేలాడే అధికారవర్గం వ్యతిరేకంగా వుంది.

"ఆహార ధాన్యాల దిగుమతులకు మరిన్నిసారు రేవుల అభివృద్ధి ఇతర రవాణా సౌకర్యాలను సత్వరంగా ఏర్పాటు చేయటానికి విషయంతో సమస్యయు దృక్పథం లేదు.

"ఆహార ధాన్యాలు నిల్వ ఏర్పాట్లు చేసే విషయంలో యోచన, చర్చలు తొలిదశలో వున్నాయి. తెగుళ్ల నివారణకు, క్రిమిసంహారానికి అనువైన పద్ధతులలో లోపం వుంది, దేశ ఆహార పంటభరాలో అధికభాగం కీటకాలు పొట్ట పెట్టుకున్నాయి.

అధ్యక్షుడు జాన్‌సన్ వచ్చే ఫిబ్రవరిలో ఇక్కడ భారత్ ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొన్నప్పుడు ఈ విషయాలు చర్చించగలరని ఈవెనింగ్ స్టార్ పేర్కొన్నది.

ద్విభాషా నిఘంటువులు

అన్నామలైనగర్, డిసెంబరు 13: అన్నామలై విశ్వవిద్యాలయంలోని భాషాశాస్త్ర అధ్యయన కేంద్రం, ఒక ద్విభాషా నిఘంటువును తయారు చేయుటకు ఉద్యమించింది. తమిళం, మళయాళం, కన్నడం, తుళు, తెలుగు, కొంగాళి, హిందీ, ఉర్దూ భాషలకుసంబంధించి ఈ నిఘంటువు రూపొందిస్తున్నారు. ఈ అధ్యయన కేంద్రం తలపెట్టిన ప్రణాళిక ప్రకారం, ఇంగ్లీషు అనుసంధాన భాషగా బాలతీయ భాషలను సంబంధించి, 56 విభిన్న నిఘంటువులు ఏర్పాటు కావున్నవి. ఈ విషయం గ్రాంథ్యసంఘం ద్రావిడ భాషోత్పత్తి శాస్త్ర ప్రత్యేక అధ్యయనమునకు సంబంధించిన ఎండనాల సంఘసభ్యులు నేడు ఈ విశ్వవిద్యాలయంలోని అధ్యయన కేంద్రం సందర్శించినప్పుడు, అధ్యయన కేంద్రం అధికారులు వారికి తెలియచేశారు.

గ్రాంథ్యసంఘం ద్రావిడ భాషోత్పత్తి శాస్త్ర ప్రత్యేక అధ్యయనం అంచనాల సంఘానికి, ప్రొఫెసర్ ఎ. ఆర్. వాడియా అధ్యక్షులు.

మీ అభిరుచికి బహురుచికరం పోల్సన్

పోల్సన్స్ కాఫీ

పరిపక్వంగా వేయించబడిన గింజలనుండి తయారు చేయబడినది.—కాఫీ చేదుగా మండునట్లు అమితంగా వేయించబడవు. రుచిలేకుండా తప్పనామండునట్లు లోపంగావేయించబడవు. జాగ్రత్తగా కోరండి. కాఫీ తయారు చేసే మంచి పాత పద్ధతిలో ఇప్పటికీ ఉత్తమ పద్ధతి.

పోల్సన్—వెన్న, నెయ్యి, పిండి మరియు టీ సందర్భమున ఇంట్లో వాడుకపడం కూడా.

ప్రతియిన బహుమానాలకోసం బహుమాన కూపన్‌లను కూడ బెట్టండి!

పోల్సన్ లిమిటెడ్ □ బొంబాయి □ అనంద్ □ పాట్నా

PL 6R TL EA

కుమార్తె హత్య: ఉపపతితో సహా తండ్రి అరెస్టు

ఎర్నాకులం, డిసెంబర్ 14: త్రిపువితురాలోని ఒక విద్యార్థిని అనుమాన పరిస్థితులలో నవంబరు 11న మృతి చెందిన సందర్భంగా పోలీసులు, నేడు ఆ బాలిక తండ్రిని, అతని ఉపపతి కత్తెను అరెస్టు చేశారు.

వోస్, కంబోడియా సరిహద్దు ప్రాంతాలపై అమెరికాదాడులు

ఉత్తర వియత్నాం ఆరోపణ

పారిస్, డిసెంబర్ 14: వియత్నాం పోరాటాన్ని మొత్తం ఇండో—చైనా అంతటికి విస్తరింపజేయాలని అమెరికా ఆలోచిస్తున్నదని ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రిత్వశాఖ నిన్న ఆరోపించింది. అమెరికన్లను పూర్తిగా వెడిలివేయడానికి ఇండోచైనా ప్రజలు ఏకం కావాలని ఆ మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

కంబోడియా, లావోస్‌లలోని కొన్ని భాగాలు గుండా దక్షిణ వియత్నాంలోకి గల అక్రమప్రవేశ మార్గాలను కంట్రోలు చేయడానికి అమెరికా ప్రయత్నిస్తోందని కూడా ఆ ప్రకటనలో ఆరోపించారు.

అమెరికా సామ్రాజ్యవాదులు వారి అనుచరులు లావోస్‌లోని విముక్తిప్రాంతాలపైన కంబోడియాలోని సరిహద్దు ప్రాంతాలపైన పదేపదే దాడిచేస్తున్నారని ప్రకటనలో పేర్కొన్నారు.

154 మంది గెరిల్లాల మృతి

సైగాన్, డిసెంబర్ 14: సైగాన్‌కు 100 కిలోమీటర్ల దూరంలో నేడు జరిగిన సంఘర్షణలో 154 మంది గెరిల్లాలు మరణించారు. 13 మంది పట్టుబడ్డారు.

—:o:—

భారత్‌కు బ్రిటిష్ గయానా కానుక

జార్జిటౌన్ (బ్రిటిష్‌గయానా) డిసెంబర్ 14: భారతదేశంలో క్షామ నివారణకు కానుకగా, భారత్‌కు 43 టన్నుల బియ్యం పంపేందుకు ఇక్కడ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఢిల్లీలో లాగ్రాడ్యుయేట్ల నిరాహారదీక్ష విరమణ

న్యూఢిల్లీ, డిసెంబరు 12: ఎనిమిది రోజులుగా కేంద్ర న్యాయశాఖామంత్రి లేశోక్ సేన్‌గృహము ముంగిట ఉత్తరాది లా విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు తాము కొనసాగిస్తున్న నిరాహారదీక్షను నేడు విరమించారు. అంతకు ముందు శ్రీ సేన్ అడ్వొకేటుగా నమోదు అవుటకు కూర్చుండవలసిన బార్ కౌన్సిలు పరీక్షకు కావలసిన తర్ఫీదుపొందలేని లా గ్రాడ్యుయేటుల సమస్యను పద్నాలుగు పరిశీలించగలమని హామీ యిచ్చినట్లు తెలుస్తోంది. అడ్వకేట్సు చట్టం రద్దుచేయుటగాని, బార్ కౌన్సిలు పరీక్షకు కూర్చుండవలసిన అవసరంలేకుండా మినహాయింపుకుగాని చేయాలని కోరుతూ 150 మంది లా గ్రాడ్యుయేటులు ప్రదర్శనలు జరిపారు. తర్వాత వారి ప్రతినిధులను శ్రీ సేన్ కలిసికొన్నారు. ఢిల్లీ, పంజాబు, ఉత్తరప్రదేశ్, మరి లా గ్రాడ్యుయేట్లు, యీ ప్రదర్శనలో పాల్గొన్నారు. అడ్వకేటులుగా అవుటకు కావలసిన శిక్షణ గురించి, అడ్వకేటులుగా నమోదు చేయటం గురించి, బార్ కౌన్సిలు నియమావళిని పునఃపరిశీలించటము న్యాయవాదులైన పార్లమెంటు సభ్యులతోకూడిన ఒక సంఘాన్ని నియమించాలని తాము పార్లమెంటులోచేసిన ప్రకటనను, న్యాయమంత్రి ప్రదర్శనలు చేసిన గ్రాడ్యుయేటుల ప్రతినిధులకు గుర్తుకు తెచ్చారు.

డన్‌లప్ ట్రక్కు మరియు బస్సు టైర్లు

'హైవే' టైర్లు:
మంచి రహదారులమీద అసంఖ్యాకమైన మైళ్లదూరం ప్రయాణం చేయటానికి మిగుల ఉపకరించే ప్రామాణికమైన టైర్లు.

'ఆర్. కె. 10' టైర్లు:
ఒక్కొమారు రోడ్లు బాగుండవు! అయినా అత్యవసర పనిమీద వెళ్లితీరాలి. ఇలాంటి సమయాల్లో కూడా మంచి రహదారులు లేకపోయినా, అత్యధికమైన మైళ్లదూరం ప్రయాణం చేయవచ్చును—యీ టైర్లను ఉపయోగిస్తూ. విశేషించి, ఇవి వెనుకతట్రాలకు బాగా పనికివస్తాయి.

'ట్రాక్‌మాస్టర్' టైర్లు:
మంచి రహదారులు వున్నా, లేకపోయినా ఉపయోగానికి పనికివచ్చే ప్రీమియం టైర్లు.

'పవర్ గ్రిప్' టైర్లు:
బొగ్గు, తదితర గనుల త్రవ్వకంలోను, క్లిష్టమైన మార్గాలలోను, నిర్మాణపు పనులలోను ఉపయోగించే వాహనాలకోసం వీటిని ప్రత్యేకంగా తయారు చేశారు.



● ప్రతి టైరూ అసంఖ్యాకమైన మైళ్లదూరం ప్రయాణం చేస్తుంది! ● తిరిగి 'రిట్రెడింగు' చేసికోటానికి బృహత్తరమైన అవకాశం వుంది!! ● ప్రతి ప్రయాణంలోని, ప్రతి సగటుమైలుకు అయే వ్యయం బహు స్వల్పం!!!

మీ అవసరానికి సరిగ్గా సరిపోయే టైరు డన్‌లప్

DGC-33 TE